www.jananinadam.com
RNI NO.TELTEL /12314

# జననినాదం

తెలుగు దినపత్రిక

ప్రతి అక్షరం - సామాన్యుడి అయుధం

Follow :

Simultaneously published from Asifabad & Hyderabad.
ఎడిటర్ జాధవ్ రోహిదాష్
సంపుటి : 1 సంచిక:201
మంగళ వారం 17-12- 2024
పేజీలు: 5
వెల: రూ.3.00



విలెకర్లు కావలెను

జననినాదం

ప్రతి అక్షరం సామాన్యుడి అయుధవ తెలుగు దినపత్రిక

సమాజం,స్థానిక రాజకీయ అంశాలపట్లకనీసం అవగాహన కలిగి ఉండి చక్కని రాత,ఓర్పు,నేర్పుగల జర్నలిస్టులకు (జననినాదం) తెలుగుదినపత్రిక ఆహ్వానం పలుకుతోంది. ఆసిఫాబాద్ జిల్లాలో పాత్రికేయులుగా ప్రతిభను చాటేందుకు అసక్తిగల వారు సంప్రదించగలరు.

సంప్రదించాల్సిన నెంబర్ 9550100197 9490111460



- అసెంబ్లీ నేటికి వాయిదా
- అసెంబ్లీలో చర్చకు డిమాండ్
- బీఆర్ఎస్ వాయిదా తీర్మానానికి స్పీకర్ నో
- సభలో బీఆర్ఎస్ నేతల నినాదాలు
- దోపిడి రాజ్యం, దొంగల రాజ్యం అంటూ గందరగోళం
- రైతుల బేడీల ఫోటోలతో నిరసన
- మార్షల్స్ వచ్చినా వెనక్కి తగ్గని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు

## లగచర్ల అంశంపై బీఆర్ఎస్ పట్టు..

హైదరాబాద్: లగచర్ల అంశంపై శాసనసభలో చర్చకు బీఆర్ఎస్ పట్టుబట్టింది. దీనిపై వాయిదా తీర్మానం కూడా నేడు స్పీకర్ కు అందజేసింది. అయితే ఈ తీర్మానాన్ని స్పీకర్ గడ్డం ప్రసాద్ తిరస్కరించారు..

2వ పేజీలో...



## భయాందోళన కల్గిస్తున్న చిరుత పులి

2వ పేజీలో...


అదిలాబాద్, డిసెంబర్ 16,: తెలుగు రాష్ట్రాల్లోని పలు జిల్లాల్లో వన్య మృగాలు సంచారం కలకలం రేపుతోంది. ఏపీలోని శ్రీశైలం, మహానంది...తెలంగాణలోని భద్రాద్రి కొత్తగూడెం, ఆదిలాబాద్ లో చిరుత, పెద్ద పులి సంచారం ప్రజలను భయాందోళనకు గురిచేస్తుంది. ఆదిలాబాద్ జిల్లాలో చిరుత దాడిలో ఓ మహిళ గాయపడిందిశ్రీశైలం మరోసారి చిరుత కలకలం రేపింది. శ్రీశైలం జలాశయం సమీపంలో రోడ్డు పక్కన గోడపై చిరుత కనిపించిందని వాహనదారులు తెలిపారు. చిరుతను చూసి వాహనదారులు భయాందోళనకు గురయ్యారు. రోడ్డుపై కూర్చొన్న చిరుత పులిని వీడియోలు తీశారు. ఈ వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. శ్రీశైలంలో చిరుత సంచారంతో ఆలయానికి వచ్చే భక్తులు భయాందోళన చెందుతున్నారుశ్రీశైలంలో ఇటీవల సైతం చిరుత సంచరించినట్లు వార్తలు వచ్చాయి.



## ఏడాది పాలన.. మోదం... ఖేదం

హైదరాబాద్, డిసెంబర్ 16, : తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది గడిచింది. ఈ ఏడాది కాలంలో అనేక కీలక నిర్ణయాలు తీసుకున్న ప్రభుత్వం.. ప్రజల మన్ననలు పొందింది. అయితే మూసీ శుద్ధీకరణ, హైడ్రా విషయంలో కొంత వ్యతిరేకత వ్యక్తమైంది. తెలంగాణలో కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకివచ్చి ఏడాది గడిచింది. తొలి ఏడాదిలో మిశ్రమ ప్రగతిని చూపుతోంది. ఎన్నికల హామీలపై పార్టీ పనితీరు అసమానంగా ఉంది. బీఆర్ఎస్ పదేళ్లలో చేసిన అప్పులను చూపుతూ చాలా హామీలను ఇంకా పెండింగ్‌లోపెట్టింది. కొన్నింటిని సమయానుకూలంగా అమలు చేయాలని రేవంత్ సర్కార్ భావిస్తోంది.

2వ పేజీలో...



## వయోట్‌ను అతలాకుతలం చేసిన తుపాను 300మందికి పైగా గాయాలు

న్యూఢిల్లీ, డిసెంబర్ 16 : హిందూ మహాసముద్ర ద్వీపసమూహమైన మయోట్‌ను అత్యంత శక్తిమంతమైన తుపాను అతలాకుతలం చేసింది. ఈ తుపాను ధాటికి వేల సంఖ్యలో ప్రజలు మరణించి ఉంటారని స్థానిక మీడియా అంచనా వేసింది. ఆగ్నేయా హిందూ మహాసముద్రంలో ఏర్పడిన చిడో తుపాను గత రాత్రి మయోట్‌ను తాకింది. ఆ సమయంలో గంటలకు 200 కిమీ కంటే ఎక్కువ వేగంతో గాలులు వీచాయి. ఈ గాలుల ధాటికి ఇళ్లు, ప్రభుత్వ భవనాలు, ఆసుపత్రులు పూర్తిగా దెబ్బతిన్నాయి. ఈ భారీ తుపాను ధాటికి భారీగా ఆస్తి, ప్రాణ నష్టం సంభవించింది. ఇప్పటి వరకూ పదుల సంఖ్యలో ప్రాణాలు కోల్పోయారు. 300 మందికిపైగా గాయపడ్డారు. అయితే, మృతుల సంఖ్య అసాధారణ రీతిలో ఉంటుందని స్థానిక అధికారులు పేర్కొంటున్నారు. వందలు, వేల సంఖ్యలో ప్రజలు మరణించి ఉంటారని ఫ్రాన్స్ అంతర్గత మంత్రిత్వ శాఖ తెలిపింది. 'బాధితులను లెక్కించడం కష్టం. మృతుల సంఖ్య కచ్చితంగా వందల్లోనే ఉంటుదని భావిస్తున్నాం. బహుశా వేలల్లో కూడా ఉండొచ్చు' అని పేర్కొంది. కాగా గత 90 ఏళ్లలో ఇంత బీభత్సమైన తుపాను చూడలేదని స్థానిక అధికారులు చెబుతున్నారు.



## రాజ్యాంగాన్ని అపహాస్యం చేసిన చరిత్ర కాంగ్రెస్‌ది

ఇప్పుడేమో రాజ్యాంగం అంటూ కలవరిస్తోంది లోక్‌సభలో దుయ్యబట్టిన మంత్రి నిర్మలా సీతారామన్

న్యూఢిల్లీ,డిసెంబర్16 : కుటుంబం కోసం రాజ్యాంగాన్నే మార్చివేశారని కాంగ్రెస్‌ను కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ దుయ్యబట్టారు. ఇప్పుడు మాత్రం రాజ్యాం గ పరిరక్షణ గురించి ప్రసంగాలు చేస్తోం దని సీతారామన్ మండిపడ్డారు. భారత రాజ్యాంగాన్ని ఆమోదించుకొని 75వ ఏడాదిలోకి అడుగుపెట్టిన సందర్భంగా రాజ్యసభలో సోమవారం ప్రత్యేక చర్చ జరుగుతోంది. అధికార పక్షం తరఫున కేంద్రమంత్రి నిర్మలాసీతారామన్ చర్చను ప్రారంభించారు. ఈసందర్భంగా కాంగ్రెస్‌పై ఘాటు వ్యాఖ్యలు చేశారు. 'రెండో ప్రపంచయుద్ధం తర్వాత దాదాపు 50 దేశాలకు స్వాతంత్ర్యం లభించింది. అవి రాజ్యాంగాన్ని రచించుకున్నాయి. కాలక్రమంలో పలు దేశాలు తమ రాజ్యాంగం అసలు ఉద్దేశాన్ని మార్చివేశాయి. కానీ మన రాజ్యాంగం మాత్రం కాలపరీక్షలను తట్టుకొని నిలబడింది. వాక్ స్వాతంత్ర్యా న్ని అణచివేసేందుకు కాంగ్రెస్ సవరణలు చేసింది.ఇందిర హయాంలో విధించిన ఎమర్జెన్సీ, 42వ రాజ్యాంగ సవరణ గురించి ఆమె ప్రస్తావించారు. 'కాంగ్రెస్ చేసిన సవరణలు రాజ్యాంగం బలోపేతా నికి కాదు. అధికారంలో ఉన్నవారిని రక్షించుకోవడానికి.. కుటుంబం కోసం ఈ పక్రియను ఉపయోగించారు' అని వ్యాఖ్యలు చేశారు. ఇందిర అధికారంలో ఉన్నప్పుడు రాజ్యాంగాన్ని నిలిపివేయాలని ప్రయత్నించారని భాజపా చీఫ్, కేంద్రమంత్రి జేపీ నడ్డా విమర్శించారు. ఈ వ్యాఖ్యలపై కాంగ్రెస్ నుంచి అభ్యంతరం వ్యక్తమైంది.



## హైదరాబాద్‌లో పడిపోతున్న ఉష్ణోగ్రతలు

2వ పేజీలో...

గతంలో ఎన్నడూ లేనంతగా 7.1 డిగ్రీలుగా నమోదు




2వ పేజీలో...

## జమిలి చిక్కుముడులు అన్నీ ఇన్నీ కావు

డిల్లీ: జమిలి ఎన్నికలకు సంబంధించిన రెండు బిల్లులకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపిన సంగతి తెలిసిందే. ప్రస్తుతానికి లోక్‌సభ, రాష్ట్రాల అసెంబ్లీలకు ఏకకాలంలో ఎన్నికలను నిర్వహించే బిల్లులనే ప్రభుత్వం తీసుకొస్తున్నట్టు సమాచారం. స్థానిక సంస్థల ఎన్నికలపై తరువాత నిర్ణయం తీసుకునే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. రామ్‌నాథ్ కోవింద్ కమిటీ సిఫార్సుల ప్రకారం లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలతో పాటు స్థానిక సంస్థల ఎన్నికలనూ నిర్వహించాల్సి ఉంది. అయితే స్థానిక సంస్థల ఎన్నికల విషయం ప్రస్తుతానికి పక్కనపెట్టి లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలపై తీసుకొచ్చిన బిల్లులకు కేబినెట్ ఆమోదం తెలిపింది. దీనికి 50 శాతం రాష్ట్రాల ఆమోదం తెలపవలసిన అవసరం లేదని చెబుతున్నారు. స్థానిక సంస్థల ఎన్నికలను కూడా ఒకేసారి నిర్వహించాలంటే రాజ్యాంగ సవరణతోపాటు 50 శాతం రాష్ట్రాలు ఆమోదించవలసి వస్తుంది. ఈ జమిలి ఎన్నికలకు దేశంలో 32 పార్టీలు అనుకూలంగా ఉన్నాయి. 15 పార్టీలు వ్యతిరేకిస్తున్నాయి. దీని వల్ల స్థానిక, ప్రాంతీయ అంశాలు పక్కకు పోయి జాతీయ అంశాలదే పైచేయి అవుతుందని ప్రాంతీయ పార్టీలు ఆందోళన చెందుతున్నాయి. ఈ నేపథ్యంలో జమిలి ఎన్నికల సాధ్యాసాధ్యాలపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. వన్ నేషన్,



## ప్రజా సమస్యల నుంచి పారిపోతున్న కాంగ్రెస్

2వ పేజీలో...

ఎంత తప్పించుకున్న కాంగ్రెస్ పాలనను ఎండగడతాం జగదీశ్‌రెడ్డి

హైదరాబాద్, డిసెంబర్ 16 : ప్రజా సమస్యల నుంచి కాంగ్రెస్ ప్రభుత్వం పారిపోతుందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నాయకులు జగదీశ్ రెడ్డి విమర్శించారు. ఎంత తప్పించుకున్నా ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని ఎండగడుతూనే ఉంటామని ఆయన స్పష్టం చేశారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద సోమవారం జగదీశ్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం తీరుపై నిప్పులు చెరిగారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి సమయం ఇవ్వాలని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చెప్పారని మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి గుర్తుచేశారు.

# జమిలి చిక్కుముడులు అన్నీ ఇన్నీ కావు

మొదటిపేజీ తరువాయి...

జమిలి ఎన్నికల ఆలోచన వెనుక ఆంతర్యం ఏమిటి? అని ప్రశ్నించుకుంటే 2015నాటి ఓ సర్వే ప్రకారం ఏకకాలంలో లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలు జరిగితే 77 శాతం ఓటర్లు రెండింటా ఒకే పార్టీకి ఓటు వేస్తారని తేలింది. దీన్ని దృష్టిలో ఉంచుకునే బిజెపి నేతలు జమిలి ఎన్నికలను తెరపైకి తీసుకువస్తున్నారని ఒక అంచనా. దేశమంతటా డబుల్ ఇంజన్ సర్కారుకై తహతహలాడుతున్న బిజెపి ఓటర్ల తాలూకు ఈ ఏకకాలపు ఎన్నికల మనస్తత్వం కలిసొస్తుందని బిజెపి ఆశపడుతోంది. నిజానికి ఏకకాలంలో ఎన్నికలు అనేవి మన దేశానికి కొత్తేమీ కావు. 1951-52లో మొదటి జనరల్ ఎలక్షన్ల నుంచి లోక్‌సభ , రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు ఒకేసారి జరుగుతుండేవి. అయితే కాలవ్యవధి పూర్తికాకుండానే రాష్ట్ర అసెంబ్లీలు రద్దవడం ఎప్పుడైతే మొదలైందో, అప్పుడు 1967 తర్వాత నుంచి ఎన్నికల కథ మారిపోయింది. 2020 నవంబర్ 26 న జరిగిన అఖిల భారత సభాధ్యక్షుల సమావేశంలోనూ ప్రధాని మోడీ జమిలి ఎన్నికల అమలు తప్పనిసరి అని స్పష్టం చేశారు. లోక్‌సభకు, విధాన సభకు, స్థానిక సంస్థలకు ఒకేసారి ఎన్నికలు జరిగితే ప్రభుత్వానికి ఆర్థిక భారం చాలా వరకు తగ్గుతుందని, ఎన్నికల ఆంక్షలు పదేపదే అడ్డుతగలకుండా అభివృద్ధి పథకాలను సజావుగా అమలు చేయడానికి వీలవుతుందని అభిప్రాయం వెలిబుచ్చారు. ఎన్నికల నియమావళి అమలుతో ప్రభుత్వ పథకాలు నిలిచిపోతాయన్నది వాస్తవమే అయినా ఈ సమస్యను పరిష్కరించడానికి జమిలి ఎన్నికలే శరణ్యం అనుకోవడం సమంజసం కాదని రాజ్యాంగ నిపుణులు హెచ్చరిస్తున్నారు. ప్రస్తుత రాజకీయ పరిస్థితుల బట్టి శాసనసభల్లో అధికార పక్షాలు అధికారంలో ఉండే అవకాశాలు తక్కువగా ఉంటున్నాయి. శాసనసభ్యుల ఫిరాయింపుల వల్ల అవి మెజారిటీ కోల్పోయి, కూలిపోయే అవకాశాలే ఎక్కువగా తటస్థపడుతున్నాయి. ఏ ఒక్కపార్టీ తగిన మెజారిటీతో ప్రభుత్వాన్ని నెలకొల్పే అవకాశం లేనప్పుడు కొద్ది కాలం రాష్ట్రపతి పాలన విధించినా, ఆ తర్వాత ఎన్నికలు నిర్వహించడం తప్పనిసరి అవు తుంది. అంతేకాదు ఒక్కో రాష్ట్ర అసెంబ్లీ పదవీకాలం ఒక్కోసారి ముగింపుకి చేరుకుంటుంది. అలాంటప్పుడు లోక్‌సభ ఎన్నికలు జరిగేవరకు ఆ రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించి కొనసా గించడం ప్రజాస్వామిక ప్రక్రియకు తీవ్ర విఘాతం కలుగుతుందని రాజ్యాంగ నిపుణులు చెబుతున్నారు. అయితే ఈమేరకు రాజ్యాంగ సవరణలు చేయడానికి మోడీ ప్రభుత్వం సిద్ధమవుతోంది. ప్రస్తుత రాజ్యాంగ నిబంధనల ప్రకారం రాజ్యాంగం 83వ ఆర్టికల్ రాజ్యసభ పూర్తిగా రద్దు కావడమనేది లేకుండా చూస్తుంది. రాజ్యాంగ 85 వ అధికరణ పార్లమెంటను సమావేశ పర్చడం, సమావేశాలను ముగించడానికి సంబంధించినది. ఏడాదిలో కనీసం రెండు సార్లయినా పార్లమెంట్‌ను సమావేశపర్చాలని ఈ అధికరణ చెబుతోంది. అంటే ప్రతి రెండు సమావేశాల మధ్య వ్యవధి ఆరు మాసాలకు మించరాదు. ఆర్టికల్ 172 ఎమ్మెల్యేల్సీ పొడిగింపునకు సంబంధించింది. ఆర్టికల్ 175 రాష్ట్ర శాసన సభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగించడం, వాటికి సందేశాలను పంపించడాన్ని నిర్దేశిస్తురది. 356 అధికరణ రాష్ట్రాల్లో కల్లోల పరిస్థితులు ఏర్పడినప్పుడు వాటిని నివారించడంలో ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమైనప్పుడు కేంద్రం జోక్యం చేసుకుని అక్కడి పరిస్థితులను చక్కదిద్దడానికి వీలు కల్పిస్తుంది. అప్పుడు ఈ అన్ని అధికరణాలను తగు రీతిలో సవరిస్తే కానీ జమిలి ఎన్నికలు అమలు చేయడం సాధ్యం కాదు. ప్రపంచంలో జమిలి ఎన్నికల సంప్రదాయం బెల్జియం, స్వీడన్, దక్షిణాఫ్రికాలో ఉంది. ఏదేమైనా ఈ జమిలి ఎన్నికల నిర్వహణ ఎన్నో చిక్కులు, సవాళ్లతో ముడిపడి ఉందన్నది వాస్తవం.

# బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడులు



### లోక్‌సభలో ఆందోళన వ్యక్తంచేసిన ప్రియాంక తక్షణ చర్యలకు ప్రభుత్వానికి డిమాండ్

న్యూఢిల్లీ,డిసెంబర్16 : బంగ్లాదేశ్ ఘటనలపై కాంగ్రెస్ ఆందోళన వ్యక్తం చేసింది. ఆ దేశంలో మైనారిటీలు, హిందువులపై దాడులు జరుగుతున్న ఘటనలపై లోక్‌సభలో కాంగ్రెస్ ఎంపీ ప్రియాంకాగాంధీ మాట్లాడారు. ఆ దాడులపై భారత్ గళం విప్పాలని కోరారు. 'బంగ్లాదేశ్ లో మైనారిటీలైన హిందూ, క్రిస్టియన్‌లపై జరుగుతున్న దాడులపై భారత ప్రభుత్వం గళం విప్పాలి. ఆ దేశంతో మాట్లాడి పరిస్థితిని చక్కదిద్దేందుకు అక్కడి ప్రభుత్వాన్ని కోరాలని అన్నారు. విజయ దివస్ సందర్భంగా 1971 యుద్ధంలో అమరులైన వారికి లోక్‌సభ వేదికగా సెల్యూట్ చేశారు. ఆనాటి తూర్పు పాకిస్థాన్ పరిస్థితిని ఇందిరాగాంధీ ధైర్యంగా చక్కదిద్దారని కొనియాడారు. ఇకపోతే ప్రియాంకా బ్యాగ్ అందరి దృష్టిని ఆకర్షించింది. దానిపై 'పాలస్తీనా' అని ఇంగ్లీష్‌లో రాసి ఉంది. ఇజ్రాయెల్ దాడులతో దుర్భర పరిస్థితులను అనుభవిస్తోన్న పాలస్తీనా ప్రజలకు సంఘీభావంగా ఆమె దానిని తీసుకువచ్చారు. ఇదిలా ఉంటే.. బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్‌హసీనా దేశం విడిచివెళ్లిన తర్వాత బంగ్లాలో హిందూ మైనార్టీలపై దాడులు పెరిగి పోతున్నాయి. ముఖ్యంగా ఇస్కాన్‌కు చెందిన చిన్మయ్ కృష్ణదాస్ అరెస్టుతో పరిస్థితి మరింత దిగజారింది. ఆయనకు న్యాయసాయం అందించడంపై కూడా ఆందోళనలు నెలకొన్నాయి.దీనిపై ఇటీవల విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ మాట్లాడుతూ.. దాడులను నివారించడానికి ఆ దేశ తాత్కాలిక ప్రభుత్వం మైనారిటీలు, హిందువుల భద్రతకు తగిన చర్యలు తీసుకుంటుందని ఆశిస్తున్నట్లు వెల్లడించారు. ఈవిషయంపై ఇటీవల భారత విదేశాంగశాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ బంగ్లాదేశ్‌కు వెళ్లి అక్కడి నేతలతో చర్చలు జరిపారన్నారు.

# పేర్ని నాని సతీమణ ముందస్తు బెయిల్

### విచారణ 19కి వాయిదా వేసిన కోర్టు

విజయవాడ,డిసెంబర్16 : వైసీపీ మాజీ మంత్రి పేర్ని నాని సతీమణి జయసుధ ముందస్తు బెయిల్ పిటిషన్ విచారణ ఈనెల 19కి వాయిదా పడింది. 185 టన్నుల రేషన్ బియ్యాన్ని మాయం చేశారనే అభియోగాలపై పేర్ని నాని సతీమణి జయసుధపై మచిలీపట్నం తాలుకా పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు అయ్యింది. ఈ కేసులో పోలీసులు అరెస్టు చేయకుండా తనకు ముందస్తు బెయిల్ మంజూరు చేయాలంటూ ఆమె గత శుక్రవారం జిల్లా కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. బెయిల్ పిటిషన్‌ను తొమ్మిదవ అదనపు జిల్లా కోర్టుకు జిల్లా జడ్జి బదిలీ చేశారు.

కాగా, నేడు విచారణ చేపట్టిన న్యాయస్థానం పోలీసుల నుంచి సీడీ ఫైల్ రాకపోవటంతో విచారణను ఈనె 19కి వాయిదా వేసింది. అయితే గత వారం రోజులుగా పేర్ని నాని కుటుంబం అజ్ఞాతంలోకి వెళ్లిపోయింది. ఆయన కుటుంబ సభ్యుల కోసం బందరు పోలీసులు విస్తృతంగా గాలిస్తున్నారు. నాని సన్నిహితుల కాల్ డేటాను సైతం పోలీసులు పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది.

# కొడాలి,వల్లభనేనిల ఆచూకీ చెబితే బహుమానం

### టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుద్ధా వెంకన్న

విజయవాడ,డిసెంబర్16 : కనిపించకుండా పోయిన వైసీపీ నేతలు కొడాలి నాని, వల్లభనేని వంశీల ఆచూకీ తెలిపితే రూ.1,116 బహుమతిగా ఇస్తానని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుద్ధా వెంకన్న ప్రకటించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అప్పటివరకూ రెచ్చిపోయిన వారిద్దరూ సైలెంట్ అయిపోయారని ఆయన అన్నారు. వైసీపీ అధినేత జగన్ విధానాలు, పోకడలు నచ్చకే ఆ పార్టీని అనేక మంది నేతలు వీడుతున్నట్లు చెప్పారు. మరికొన్ని రోజుల్లో వైసీపీ ఖాళీ అవ్వడం ఖాయమని బుద్ధా వెంకన్న జోస్యం చెప్పారు.ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీకి హాజరుకాని 11 మంది వైసీపీ ఎమ్మెల్యేలు తక్షణమే రాజీనామా చేయాలని బుద్ధా వెంకన్న డిమాండ్ చేశారు. అసెంబ్లీకి రాకుండా ప్రతినెలా వారు రూ.1.75 లక్షల జీతం తీసుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అంత జీతం తీసుకుంటున్నా వారు ప్రజల గురించి ఏ ఒక్కరోజూ మాట్లాడలేదన్నారు. అసెంబ్లీకి హాజరుకాని వైసీపీ ఎమ్మెల్యేలను మేకలుగా పరిగణిస్తామని, వైసీపీలో 11మేకలు ఉన్నాయని, అవి ప్రజాధనాన్ని శుభ్రంగా మేస్తున్నాయని బుద్ధా ఎద్దేవా చేశారు. వాటిలో పెద్ద మేక ఎప్పుడు ఏం మాట్లాడుతుందో తెలియదని, గతంలో సీఎంగా పనిచేసిన ఆ వ్యక్తికి ప్రజలు తగిన బుద్ధి చెప్పటంతో బెంగళూరుకు పారిపోయాడని ఆయన విమర్శించారు. వైసీపీ ఎమ్మెల్యేలు అసెంబ్లీకి హాజరు రాకుండా ఎన్నుకున్న ప్రజలను అవమానిస్తున్నారని బుద్ధా వెంకన్న మండిపడ్డారు.

# భయాందోళన కల్గిస్తున్న చిరుత పులి

మొదటిపేజీ తరువాయి...

ఆర్టీసీ బస్టాండ్, ఏఈవో ఇంటికి సమీపంలో చిరుత కనిపించిందనే వార్తలు వైరల్ అయ్యాయి. భక్తులు, స్థానికులు అప్రమత్తంగా ఉండాలని అటవీ శాఖ, శ్రీశైల దేవస్థానం అధికారులు సూచించారు. రాత్రి సమయాల్లో ఒంటరిగా బయటకు వెళ్లొద్దని హెచ్చరించారు. నంద్యాల జిల్లా మహానంది క్షేత్రంలోనూ చిరుత సంచారం కలకలం రేపింది. గాజులపల్లి సమీపంలో స్థానికులు చిరుతను చూశారు. చిరుత సంచారంపై అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించారు. బోను ఏర్పాటు చేసే వరకు స్థానికులు, భక్తులు అప్రమత్తంగా ఉండాలని అటవీ శాఖ అధికారులు సూచించారు. రాత్రుళ్లు ఒంటరిగా తిరగవద్దని హెచ్చరించారుతెలంగాణలోని ములుగు జిల్లాలో పెద్దపులి సంచారం స్థానికులను భయాందోళనకు గురిచేస్తుంది. తాడ్వాయి పరిసర ప్రాంతాల్లో సంచరిస్తున్న పెద్దపులి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోకి ప్రవేశించిందని అటవీ అధికారులు తెలిపారు. పినపాక, ఇల్లందు, కొత్తగూడెం అటవీ ప్రాంతాల్లో పులి తిరుగుతున్నట్లుగా అటవీ శాఖ అధికారులు హెచ్చరించారు. పెద్దపులి ములుగు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో తిరుగుతున్న పరిస్థితి ఉందన్నారు. గతంలో కరకగూడెం ఆళ్లపల్లి రేగళ్ల అటవీ ప్రాంతాల్లో పులి సంచారాన్ని అటవీ అధికారులు గుర్తించారు. తిరిపి మళ్లీ ఇప్పుడు పులి ఆనవాళ్లను అధికారులు గుర్తించారు.గుండాల, ఆల్లపల్లి మండలాల్లో గత మూడు రోజులుగా పెద్ద పులి కలకలం రేపుతోంది. గుండాలకు సరిహద్దు అడవుల్లో పులి సంచరించినట్టు ఫారెస్ట్ అధికారులు గుర్తించారు. అక్కడి నుంచి గుండాల ఆళ్లపల్లి ప్రాంతాలకు వచ్చే అవకాశం ఉందన్నారు. అటవీ ప్రాంతం సమీపంలోన ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరికలు జారీ చేశారు.ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండలం డేడ్రా గ్రామంలో ఓ మహిళపై చిరుత దాడి కలకలం రేపుతోంది. అర్క భీమ్ బాయి ఉదయం 5 గంటలకు గ్రామ సమీపంలో బహిర్భూమికి వెళ్తున్న క్రమంలో చిరుత పులి దాడి చేయడంతో బిగ్గరగా కేకలు వేసింది. కేకలు విన్న గ్రామస్తులు అక్కడికి చేరుకునేలోపే చిరుత సమీపంలోని అడవిలోకి పారిపోయింది. చిరుత దాడిలో మహిళ ముఖానికి తీవ్ర గాయాలయ్యాయి. ఆమెను బజార్ హత్నూర్ లోని పీహెచ్‌సీకి తరలించి వైద్యం అందిస్తున్నారు. మెరుగైన వైద్యం కోసం ఆమెను ఆదిలాబాద్ రిమ్స్‌కు తరలించారు. అటవీ శాఖ నుంచి తక్షణ సాయం కింద రూ.10 వేలు అందజేసినట్లు అధికారులు తెలిపారు.

# కుడా ఛైర్ పర్సన్ గా తుమ్మల రామస్వామి

కాకినాడ: కాకినాడ అర్బన్ డవలప్మెంట్ అథా రిటీ (కుడా) చైర్పర్సన్ గా నియమి తులైన తుమ్మల రామ స్వామి పదవి బాధ్యత స్వీకరణ మహోత్స వం కాకినాడ ఆర్టీవో ఆఫీస్, ఎన్ఎఫ్సిఎల్ రోడ్డు నందు కుడా కార్యాలయం వద్ద ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేశ్, ఎం ఎల్సీ యనమల రామకృష్ణుడు, కాకినాడ ఎంపీ తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్, కాకినాడ పట్టణం, కాకినాడ రూరల్, జగ్గంపేట, ప్రత్తిపాడు, అనపర్తి శాసనసభ్యులు వనమాడి కొండబాబు, పంతం నానాజీ, జ్యోతుల నెహ్రూ, వరుపుల సత్యప్రభ, నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, రాష్ట్ర టిడ్కో చైర్మన్ వేములపల్లి అజయ్, రాష్ట్ర పౌరసరఫరాల చైర్మన్ తోట సుధీర్, ఇతర కూటమి ప్రజాప్రతినిధులు ముఖ్య అతిథులుగా హాజరై తుమ్మల రామస్వామికి శుభాకాంక్షలు, అభినందనలు తెలియజేశారు. అనంతరం కాకినాడ అర్బన్ డవలప్మెంట్ అథారిటీ చైర్మన్ గా తుమ్మల రామస్వామి బాధ్యతల స్వీకరిస్తూ రిజిష్టర్ లో సంతకం చేశారు. కుడా వీసీ, కాకినాడ కమిషనర్ భావన చైర్మన్ రామస్వామితో ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా కుడా చైర్మన్ తుమ్మల రామస్వామి మాట్లాడుతూ కాకినాడ అర్బన్ డవలప్మెంట్ అథారిటీ చైర్పర్సన్ గా కుడా పరిధిలోని ప్రాంతం అభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేయడం జరుగుతుందన్నారు. తనపై నమ్మకముంచికుడా ఛైర్మన్ గా బాధ్యతలు అప్పగించిన గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, ఇతర ప్రజాప్రతినిధులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. 350 గ్రామాల పరిధిలో విస్తరించిన కాకినాడ అర్బన్ డవలప్మెంట్ అథారిటికి సంబంధించి పూర్తి పారదర్శకతతో, అవినీతి రహితంగా సేవలందిం చడం జరుగుతుం దని ఈ సందర్భం గా తుమ్మల రాస్వామి తెలియ జేశారు.

# హైదరాబాద్‌లో పడిపోతున్న ఉష్ణోగ్రతలు

మొదటిపేజీ తరువాయి...

హైదరాబాద్, డిసెంబర్ 16 : హైదరాబాద్‌లో ఉష్ణోగ్రతలు భారీగా పడిపోయాయి. గత ఆరేండ్లలో ఎన్నడూ లేనంతంగా కనిష్టానికి పడిపోయాయి. హెచ్‌సీయూ, మౌలాలీలో అత్యల్పంగా 7.1 డిగ్రీలు, బీహెచ్ఈఎల్‌లో 7.4, రాజేంద్రనగర్‌లో 8.2, గచ్చిబౌలి 9.3, వెస్ట్ మారేడుపల్లి 9.9, కుత్బుల్లాపూర్, మచ్చబొల్లారం 10.2, శివరాంపల్లి 10.3, జీడిమెట్ల 11.4, బాలానగర్ 11.5, పటాన్‌చెరు 11.7, షాపూర్‌నగర్ 11.7, లింగంపల్లి 11.8, బోయిన్‌పల్లి 11.9, బేగంపేట 12, ఆసిఫ్‌నగర్ 12, నేరెడ్‌మెట్ 12.1, లంగర్‌హౌస్ 12.2, వెూండా మార్కెట్ 12.4, చందానగర్ 12.7, షేక్‌పేట 12.8, మాదాపూర్ 12.8, ముషీరాబాద్ 12.9, చాంద్రాయణగుట్ట 13, కూకట్‌పల్లి 13.1, గోల్కొండ 13.2, సఫిల్‌గూడ, హయత్‌నగర్ 13.3, ఉప్పల్ 13.4, మల్లాపూర్ 13.5, ఆదర్శ్‌నగర్ 13.5, తిరుమలగిరి, చర్లపల్లి 13.6 డిగ్రీల చొప్పున ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఇక ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో రాష్ట్రంలోనే అతితక్కువ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఆదిలాబాద్ జిల్లా బేలాలో 6.3 డిగ్రీలు రికార్డయ్యాయి. నిర్మల్ జిల్లా తాంద్రలో 6.3, ఆదిలాబాద్ జిల్లా పోచర 6.4, జైనాథ్ 6.5, అర్లి (టీ) 6.6, చాప్రాల్ 6.6, సంగారెడ్డి జిల్లా సత్వార్ 6.6, వికారాబాద్‌లోని బంట్వారం 6.7, సంగారెడ్డిలోని న్యాల్కల్‌లో 6.7, ఎలిమినేడు, రాచలూరు (రంగారెడ్డి) 6.7, సిర్పూర్ యూ (ఆసిఫాబాద్) 6.7, చందనపల్లి (రంగారెడ్డి) 6.7, కోహీర్ (సంగారెడ్డి) 6.7, మర్పల్లి (వికారాబాద్) 6.8, వికారాబాద్ జిల్లాలోని నగరం (టీ), మన్నెగూడలో 6.8, నల్లవెల్లి (సంగారెడ్డి) 6.8, పోతరరెడ్డిపేట (సిద్దిపేట) 6.9, జహీరాబాద్ (సంగారెడ్డి) 6.9, మెనూర్ (కామారెడ్డి) 6.9, రాఘవపేట (జగిత్యాల) 7.3, కెరమెరి (ఆసిఫాబాద్) 7.3 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఉత్తరాది నుంచి ఈదురుగాలు లు, శీతల పవనాలు వీస్తుండటంతో ఉష్ణోగ్రతలు పడిపోయాయి. దీంతో ప్రజలు బయటకు రావడానికి జంకుతున్నారు.

# ప్రజా సమస్యల నుంచి పారిపోతున్న కాంగ్రెస్

మొదటిపేజీ తరువాయి...

రేవంత్ రెడ్డి సర్కార్ మాత్రం అధికారంలోకి వచ్చిన రోజు నుంచే ప్రజలపై పడిందని విమర్శించారు. హైడ్రా పేరుతో పేదల ఇండ్లను కూల్చివేసిందని మండిపడ్డారు. మూసీ సుందరీకరణ పేరుతో బడాబాబులకు దోచిపెట్టే కుట్రకు తెరతీసిందని ఆరోపించారు. లగచర్ల రైతులపై ప్రభుత్వం నిర్బంధం ప్రయోగిస్తోందని తెలిపారు. జైలులో ఉన్న లగచర్ల గిరిజన రైతులపై ప్రభుత్వం దుర్మార్గంగా వ్యవహరించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. గుండెపోటు వచ్చిన రైతుకు బేడీలు వేసి ఆస్పత్రికి తీసుకెళ్లారని అన్నారు. లగచర్ల ఘటనపై చర్చకు కోరితే ప్రభుత్వం పారిపోయిందని తెలిపారు. అసెంబ్లీ స్పీకర్ రాష్ట్ర ప్రభుత్వంలో భాగం కాదన్న విషయం గుర్తించాలని జగదీశ్ రెడ్డి సూచించారు. స్పీకర్ మా నోరు నొక్కుతున్నారని తిట్లు తిట్టేవారికే అవకాశం కల్పిస్తున్నారని ధ్వజమెత్తారు. లగచర్ల రైతుల అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. రాష్ట్రంలో ధాన్యం ఉత్పత్తిపై ప్రభుత్వం కాకి లెక్కలు చెబుతోందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం

# లగచర్ల అంశంపై బీఆర్ఎస్ పట్టు..

మొదటిపేజీ తరువాయి...

అయినప్పటికీ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు వెనక్కి తగ్గలేదు . పర్యాటక శాఖపై కాకుండా లగచర్ల రైతుల బేడీల విషయంలో చర్చ చేపట్టాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు డిమాండ్ చేశారు.చర్చకు అనుమతించాలని ప్లకార్డులు పట్టుకుని నిరసనలు తెలిపారు. లగచర్ల అంశంపై చర్చ చేపట్టాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యేల నిరసనలతో అసెంబ్లీ దద్దరిల్లింది. లగచర్ల రైతులకు బేడీలు వేయడంపై శాసనసభలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఆందోళన చేపట్టారు. రైతులకు బేడీలు వేసిన ఫొటోలతో కూడిన ప్లకార్డులతో నిరసనలు తెలిపారు. ఇదేమి రాజ్యం.. ఇదేమి రాజ్యం.. దోపిడీ రాజ్యం.. దొంగల రాజ్యం అంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు నినాదాలు చేశారు. రైతులకు బేడీలు వేస్తారా సిగ్గు సిగ్గు అంటూ విమర్శించారు. బీఆర్ఎస్ ఆందోళనతో శాసనసభ లాబీలో భారీగా మార్షల్స్ మోహరించారు. శాసనభ నుంచి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను బలవంతంగా బయటకు పంపించేందుకు యత్నించారు. అయినప్పటికీ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు వెనక్కి తగ్గలేదు. పర్యాటక శాఖపై కాకుండా లగచర్ల రైతుల బేడీల విషయంలో చర్చ చేపట్టాలని డిమాండ్ చేశారు. లగచర్ల అంశంపై ఎందుకు చర్చ చేపట్టడం లేదని ప్రశ్నించారు. విపక్ష సభ్యుల ఆందోళనతో శాసన సభను స్పీకర్ గడ్డం ప్రసాద్ రేపటికి వాయిదా వేశారు.

# ఏడాది పాలన..మోదం... ఖేదం


మొదటిపేజీ తరువాయి...

ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం తొలి వార్షికోత్సవాన్ని ఘనంగా జరుపుకుంది. డిసెంబర్ 1న ప్రారంభమైన ప్రజాపాలన విజయోత్సవాలు పేరుతో 10 రోజుల పాటు జరిగే ఉత్సవాల్లో కాంగ్రెస్ నాయకులు ప్రభుత్వ విజయాలను ఎత్తిచూపారు, కానీ అమలు చేయని హామీలపై విమర్శలను కొట్టివేశారు.2023 నవంబర్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నిల్లో రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ పార్టీ పదేళ్ల బీఆర్ఎస్ పాలనకు చెక్ పెట్టింది. కాంగ్రెస్ అధికారం చేపట్టింది. తెలంగాణ కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టో సంక్షేమం, సంస్కరణ చర్యలు, పారదర్శకతోపాటు అనే హామీలు ఇచ్చింది. ఇది తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రజల నెరవేరని ఆకాంక్షలతో పాటు, బీఆర్ఎస్ అనేక పెండింగ్ వాగ్దానాలు, నాటి ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర రావు (కెసిఆర్) ఏకపక్ష పాలనా శైలికి వ్యతిరేకంగా ప్రజల అసంతృప్తి కాంగ్రెస్ విజయం ఖాయమైంది.అధికారం చేపట్టిన రెండు రోజులకే మహాలక్షిమ పథకంలో భాగంగా ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్ సదుపాయం కల్పించారు. ఇప్పటికీ అమలవుతోంది. అయితే దీనిపై విమర్శలు కూడా ఉన్నాయి. తర్వాత ప్రజాపాలన పేరుతో ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించింది. ఏయే పథకాలు ఎవరికి కావాలి.. ఎవరు అర్హులు అనే వివరాలు తెలుసుకుని కంప్యూటరీకరణ చేసింది. తర్వాత 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ పథకం అమలు చేసింది. అయితే రేషన్ కార్డు నిబంధన విధించింది. దీంతో అర్హత ఉన్న చాలా మంది లబ్ధి పొందలేకపోతున్నారు. తర్వాత రూ.500లకే గ్యాస్ సిలిండర్ పథకం ప్రారంభించింది. ఇది కూడా కొందరికే అందుతోంది.తెలంగాణలో పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క కొత్త రేషన్ కార్డు ఇవ్వలేదని విమర్శించిన కాంగ్రెస్ పార్టీ.. అధికారంలోకి వచ్చి ఏడాది గడిచినా కొత్త కార్డుల జారీపై నిర్ణయం తీసుకోలేదు. పథకాలకు రేషన్ కార్డు అర్హతగా పెట్టడంతో చాలా మంది కొత్త కార్డుల కోసం ఎదురు చూస్తున్నారు.రైతు రుణమాఫీ చేసినప్పటికీ చాలా మందికి అందలేదన్న అభిప్రాయం ఉంది. 80 శాతం మందికి రుణమాఫీ జరిగింది. అయినా ప్రతిపక్షాలు రుణమాఫీ చాలా మందికి కాలేదన్న ప్రచారం చేస్తున్నాయి. రూ.2 లక్షలకు పైగా రుణం తీసుకున్నవారికి మాత్రమే మాఫీ కాలేదని తెలుస్తోంది. ఇక రైతు భరోసా ఇవ్వలేదు. ఏడాదికి రూ.15 వేలు ఇస్తామని హామీ ఇచ్చింది.ఇక తాము అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని చెప్పారు. కానీ రుణమాఫీ మినహా ఒక్క గ్యారంటీ కూడా పూర్తిగా అమలు కాలేదు. రూ.7 లక్షల కోట్ల అప్పుల కారణంగానే హామీలు అమలు చేయడం లేదని చెబుతోంది. పింఛన్లు రెట్టింపు చేస్తామని హామీ ఇచ్చారు. కానీ, ఇప్పటికీ అమలు కాలేదు. విద్యార్థులకు రూ.5 లక్షల రుణ కార్డులు, విద్యార్థినులకు స్కూటీలు అందలేదు.హైదరాబాద్‌లో ఆక్రమణల తొలగింపు కోసం ఏర్పాటు చేసిన హైడ్రా మొదట రాష్ట్ర వ్యాప్తంగా ప్రశంసలు అందుకుంది. కానీ, తర్వాత హైడ్రా తీరుపై విమర్శలు వ్యక్తమయ్యాయి. పేదల ఇళ్లను కూల్చడంతో చాలా మంది వ్యతిరేకించారు. ఇక మూసీ ప్రక్షాళనపై రాజకీయ దుమారం కొనసాగుతోంది. ప్రక్షాళన పేరుతో పేదల ఇళ్లను కూల్చడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి.ఇక పేదలకు ఇందిరమ్మ పథకంలో ఇళ్లు నిర్మిస్తామని, సొంత జాగా ఉన్నవారికి రూ.5 లక్షలు ఇస్తామని కాంగ్రెస్ పార్టీ హామీలు చ్చింది. కానీ ఏడాది గడిచినా ఒక్కరికి కూఏడా ఇళ్లు ఇవ్వలేదు. ఇటీవలే ప్రజాపాలన దరఖాస్తుల ఆధారంగా సర్వే చేస్తోంది.మొత్తంగా కాంగ్రెస్‌పాలనపై పూర్తిగా వ్యతిరేకత రాలేదు. దీంతో ప్రతిపక్ష బీఈఆర్ఎస్ అధినేత కూడా మౌనంగా ఉంటున్నారు. విమర్శించేందుకు పెద్దగా అంశాలు దొరకడం లేదు. దీంతో కేటీఆర్, హరీశ్‌రావుతోనే ప్రభుత్వంపై విమర్శలు చేయిస్తున్నారు.

# ప్రశాంతంగా గ్రూప్ 2 పరీక్షలు

- జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

జననినాదం,ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి16:జిల్లాలో ఈ నెల 15, 16 తేదీలలో జరిగిన గ్రూప్ 2 పరీక్షలు అధికారుల సమన్వయంతో ప్రశాంతంగా నిర్వహించడం జరిగిందని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని జిల్లాపరిషత్ బాలుర పాఠశాల, జనకాపూర్ లో గల సెయింట్ మేరీ పాఠశాలలో కొనసాగుతున్న గ్రూప్ 2 పరీక్ష కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి పరీక్ష తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 18 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరిగిందని, జిల్లాలో పరీక్షలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయని తెలిపారు. జిల్లాలో 2 రోజులపాటు జరిగిన గ్రూప్ 2 పరీక్షలు మొదటిరోజు ఉదయం, మధ్యాహ్నం 2 పేపర్లు, సోమవారం ఉదయం, మధ్యాహ్నం 2 పేపర్లు నిర్వహించడం జరిగిందని తెలిపారు. పరీక్ష కేంద్రంలోనికి సెల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ పరికరాలు, షూ లు అనుమతించడం జరగలేదని, నిబంధనల ప్రకారం పరీక్షలను సజావుగా నిర్వహించడం జరిగిందని తెలిపారు. పరీక్ష కేంద్రం వద్ద త్రాగునీరు, ఓ. ఆర్. ఎస్. ప్యాకెట్లు, మందులతో పాటు వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచడం జరిగిందని, అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా సదుపాయాలు కల్పించడం జరిగిందని తెలిపారు. అనంతరం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న గ్రూప్ 2 పరీక్ష కేంద్రాన్ని సందర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి లక్ష్మీనారాయణ, డివిజనల్ పంచాయతీ అధికారి ఉమర్ హుస్సేన్, ముఖ్య పర్యవేక్షకులు, శాఖ అధికారులు తదితరులు పాల్గన్నారు.



### గ్రూప్ 2 పరీక్ష పత్రాల భద్రతపై ప్రత్యేక చర్యలు

గ్రూప్ 2 పరీక్ష ప్రశ్నాపత్రాలు, ఓ ఎం ఆర్ షీట్ల భద్రతపై ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరిగిందని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), పరీక్షల నోడల్ అధికారి దీపక్ తివారి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని జనకాపూర్ లో గల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కొనసాగుతున్న గ్రూప్ 2 పరీక్ష కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 18 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. పరీక్ష పూర్తి అయిన వెంటనే సంబంధిత



పరీక్ష పత్రాలను జిల్లా కేంద్రంలోని సమీకఅత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్ కు భద్రత చర్యలు మధ్య తరలించాలని అధికారులకు సూచించారు. జిల్లాలో గ్రూప్ 2 పరీక్ష ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో పని చేయడం అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రూప్ 2 పరీక్షల ప్రాంతీయ సమన్వయకర్త లక్ష్మీ నరసింహ, ముఖ్య పర్యవేక్షకులు, శాఖ అధికారులు, పరిశీలకులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గన్నారు.

# కదం తొక్కిన కొలాంలు

- ఐటీడీఏ ముందు ధర్నా
- పీవీటీజీ జాబితాలో ఉన్నాం
- కొలాం రాష్ట్ర అధ్యక్షుడు టేకం భాస్కర్

జననినాదం,ఉట్నూర్ 16:మన్నేవార్లలకు ప్రభుత్వం కేటాయించిన కొలవార్ పదాన్ని తొలగించాలని ఆదివాసీ కొలం ప్రజలు కదం తొక్కారు. ఆదిమ గిరిజన కొలం సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఐటీడీఏ ముందు ధర్నా చేపట్టారు. ఈ ధర్నాకు పెద్ద ఎత్తున కోలం సంఘాల నాయకులు, ప్రజలు పాల్గని ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఈ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు టేకం భాస్కర్, జిల్లా అధ్యక్షుడు మడవి గోవింద్ రావ్, రాష్ట్ర, జిల్లా నాయకులు బాలే రావ్, నగేశ్, భీమ్రావ్, మహేష్ మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలో కొలం ప్రజలు నివాసం ఉంటున్నమన్నారు. తాము పీవీటీజీ జాబితాలో ఉన్నామని, పూర్వీకుల నుండి తాము మాతఅ భాష గా కొలం మాట్లాడుతున్నమని అప్పటి నుండి కొలవార్ గా ప్రభుత్వం కొలావార్ గా గుర్తించిందన్నారు. కానీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మన్నేవార్లను కూడా కోలవార్ గా ప్రకటనపై సమస్త కొలావార్ సమాజం అంత అసహనం వ్యక్తం చేస్తుందనీ, ఈ పదాన్ని వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ అంశంపై ప్రభుత్వాలు కమిటీలను వేయాలన్నారు. 2021లో గిరిజన సంక్షేమ శాఖ ద్వారా మన్నెవార్లను పీవీటీజీలు గా గుర్తింపు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం



పంపించిన ప్రతిపాదనను వెంటనే రద్దు చేయాలని, ఇప్పటి వరకు మన్నేవార్లకు కొలావార్ గా జారీచేసిన సర్టిఫికెట్లలన్నిటింటిని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. గిరిజనులు ఆందోళన చేస్తున్న విషయం తెలుసుకున్న ఐటీడీఏ పీఓ ఖుష్బూ గుప్తా అక్కడికి చేరుకుని వారితో మాట్లాడారు. సమస్యలను ఉన్నతాధికారుల దఅష్టికి, ప్రభుత్వం దఅష్టికి తీసుకెళ్తానని చెప్పారు. ఆందోళన సుమారుగా గంటన్నర పాటు సాగడంతో ట్రాఫిక్ జామ్ అయింది. దీంతో ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు. ధర్నాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఈ సంఘం నాయకులు, కొలం ప్రజలు పాల్గన్నారు.

## పేకాట స్థావరాలపై టాస్క్ ఫోర్స్ ఉక్కు పాదం

**పట్టుపడ్డ ఆరుగురు పేకాట రాయుళ్లు**
**రూ. 13, 220 నగదు స్వాధీనం**
**కాసిపేట పోలీస్ స్టేషన్ లో అప్పగింత**



**జననినాదం,బెల్లంపల్లి16:** పేకాట స్థావరాలపై టాస్క్ ఫోర్స్ పోలీసులు కొరడా ఝులిపిస్తున్నారు. మంచిర్యాల జిల్లా కాసిపేట మండలంలో ఆకస్మికంగా పేకాట స్థావరంపై దాడి చేసి ఆరుగురుని పట్టుకున్నారు. రూ. 13, 220 నగదును స్వాధీనం చేసుకున్నారు. ఐదు సెల్ ఫోన్లు కూడా దొరికాయి. సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. టాస్క్ ఫోర్స్ సీఐ రాజ్ కుమార్, టాస్క్ ఫోర్స్ ఎస్సై టాస్క్ ఫోర్స్ సిబ్బందితో కలిసి కాసిపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని చిన్న ధర్మారం శివారు అడవి ప్రాంతంలో రహస్యంగా నిర్వహిస్తున్న పేకాట స్థావరం పై ఆకస్మిక దాడి చేశారు. ఈ సంఘటనలో పేకాట ఆడుతున్న ఆరుగురు పేకాట రాయుళ్లు ముత్తంపల్లికి చెందిన ఎగ్గే రాజు కుమార్, వేల్పుల సతీష్, చిన్న ధర్మారానికి చెందిన షేక్ అహ్మద్, ఎండి యాకిన్, ముత్యంపల్లికి చెందిన మారం శంకర్, చిన్న ధర్మానికి చెందిన సూరం శ్రీనివాస్ రెడ్ హ్యాండెడ్ గా అరెస్టు అయ్యారు. పట్టుబడిన నిందితులను టాస్క్ ఫోర్స్ పోలీసులు కాసిపేట పోలీస్ స్టేషన్ లో అప్పగించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## పోలీస్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

**ఎస్పీ డీవీ శ్రీనివాసరావు**



**జననినాదం,ఆసిఫాబాద్జిల్లా ప్రతినిధి16:**మరో వ్యక్తి ప్రమేయం పైరవీలు లేకుండా నేరుగా పోలీస్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్పీ డీవీ శ్రీనివాసరావు సూచించారు. సోమవారం ఎస్పీ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రజలతో మమేకమైన శాంతి భద్రతలు సమస్యలు తలెత్తకుండా చూస్తూ ప్రజలకు సేవ చేయడం జిల్లా పోలిసుల పని అని పేర్కొన్నారు. ఎలాంటి సమస్యలు ఉన్న నిర్భయంగా పోలిస్ స్టేషన్ వచ్చి ఫిర్యాదు చేయాలని ప్రజలను కోరారు.

# రాష్ట్రస్థాయి పోటీల్లోను రాణించాలి

- జిల్లా స్థాయి క్రీడలు ప్రారంభించిన ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా





జననినాదం,ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి 16:గ్రామ, మండల స్థాయి క్రీడల్లో రాణించి జిల్లా స్థాయి క్రీడలకు ఎంపికైన క్రీడాకారులు రాష్ట్ర స్థాయి పోటీల్లోను రాణించాలని ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. జిల్లా కేంద్రం లోని ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో జిల్లా లెవెల్ సీఎం కప్ 2024 క్రీడలను సోమవారం నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా హాజరైనా జిల్లా కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి క్రీడలను ఆయన ప్రారంభించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ, మండల స్థాయిలో సీఎం కప్ 2024 క్రీడలను విజయవంతంగా పూర్తి చేసుకొని, జిల్లా స్థాయి పోటీల్లో పాల్గనేందుకు వచ్చిన విద్యార్థులకు ముందుగా అభినందనలు తెలియజేశారు. జిల్లా స్థాయి పోటీలలో గెలుపొంది రాష్ట్ర స్థాయిలో ఈనెల 27 నుంచి వచ్చే జనవరి 2వ తేదీ వరకు నిర్వహించే క్రీడల్లో పాల్గని, రాష్ట్ర స్థాయి పోటీల్లో విజేతలుగా నిలవాలని కోరారు.కాగా ఆరు రోజుల పాటు తేదీ 16 నుండి 21 వరకు జిల్లా స్థాయిలో వివిధ రకాల క్రీడా పోటీలు జరుగుతాయని, కబడ్డీ, ఖోఖో, అథ్లెటిక్స్, బాడ్మింటన్ బాస్కెట్ బాల్, ఫుట్ బాల్, చెస్, బాక్సింగ్, స్విమ్మింగ్ లతో పాటు మరికొన్ని రకాల క్రీడలు ఉంటాయని తెలిపారు. ఇందులో భాగంగా టాస్ వేసి క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఇందులో డి వై ఎస్ ఓ వెంకటేశ్వర్లు, స్పోర్ట్స్ అథారిటీ ఆఫీసర్ పార్థసారథి, ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షులు గోవర్ధన్ రెడ్డి, తదితరులు పాల్గన్నారు.

## "షాట్ ఫైరర్ పదవి కొరకు అంతర్గత అభ్యర్థులకు కౌన్సిలింగ్"



గోదావరిఖని : గోదావరిఖని స్థానిక టిటిసి (టెక్నికల్ ట్రైనింగ్ సెంటర్) నందు "షాట్ ఫైరర్ పదవి కొరకు సోమవారం నాడు అంతర్గత అభ్యర్థులకు కౌన్సిలింగ్" సింగరేణి వ్యాప్తంగా ఉన్న 79 షాట్ ఫైరర్ ఖాళీలను పూరించుటకు కౌన్సిలింగ్ నిర్వహించటం జరిగింది. ఆర్ జి రీజియన్ కు సంబంధించిన రామగుండం ఏరియా, 1,2,3 మరియు భూపాలపల్లి ఏరియాల నుండి 28 మంది ఉద్యోగులు. ఇట్టి కౌన్సిలింగ్ కు హాజరయినారు. కౌన్సిలింగ్ కమిటి అధికారులైన ఇంచార్జ్ యస్.ఓ.టు జియం అంజనేయప్రసాద్, పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, డి.వై.ఎస్.సి రాజన్న, యస్.ఇ రామయ్య సమక్షంలో కౌన్సిలింగ్ నిర్వహిం చటం జరిగింది. ఈ ఇట్టి కౌన్సిలింగ్ కు సంబంధించిన 28 మంది ఉద్యోగులకు సీనియారిటీ ఆధారంగా వారికి వివిధ ఏరియాలో పోస్టింగ్ ఇచ్చుటకుపూర్తి పరదర్శకంగాఅధికారులసమక్షంలో కౌన్సిలింగ్ నిర్వహిం చటం జరిగింది. ఈ కౌన్సిలింగ్ లో జూనియర్ అసిస్టెంట్ రమేష్ ఇతర అధికారులు సిబ్బంది, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## కేవైసీ పేరుతో మళ్లీ మోసాలు.. వృద్ధులే టార్గెట్



హైదరాబాద్, : సైబర్ నేరగాళ్లు కేవైసీ పేరుతో మళ్లీ మోసాలకు పాల్పడుతున్నారు. ఇటీవల హైదరాబాద్ కు చెందిన ఓ వృద్ధుడి బ్యాంకు ఖాతా నుంచి రూ.1.11 కోట్లు కొల్లగొట్టారు. బ్యాంకు ఖా తాలను అప్డేట్ చేసుకునేందుకు కేవైసీ పూర్తి చేయాలంటూ కేటుగాళ్లు వాట్సప్ ద్వారా లింకులు పంపుతున్నారని, వాటిని క్లిక్ చేసిన వెంటనే ఆయా ఖాతాదారుల వివరాలు, ఫొటోలు, ఐడీలు, ఓటీపీలు సేకరించడం ద్వారా బ్యాంకు ఖాతాలను క్లోనింగ్ చేసి డబ్బులు కొల్లగొడుతున్నారని పోలీసులు గుర్తించారు. ఇలాంటి కేటుగాళ్ల చేతిలో వృద్ధులు ఎక్కువగా మోసపోతున్నట్లు తెలుస్తున్నది.

మోసం జరిగేది ఇలా..: కేవైసీ అనేది బ్యాంకులు, ఇతర సంస్థలు తమ కస్టమర్ల గుర్తింపును ధ్రువీకరించుకునే ప్రక్రియ. దీనిలోని లోపాలను ఆసరాగా చేసుకుని మోసగాళ్లు ప్రజలను మభ్యపెడతారు. రుణాల కోసం దరఖాస్తు చేసుకున్నవారితోపాటు ఇంటర్నెట్లో వెతుకుతున్నవారి వివరాలను తెలుసుకుని ఫలానా అప్లికేషన్ డౌన్లో డ్ చేసుకోవాలని సూచిస్తారు. అనంతరం వారికి ఫోన్ చేసి వ్యక్తిగత సమాచారంతోపాటు బ్యాంకు ఖాతాలు, పాస్వర్డ్లు, ఓటీపీల వివరాలు సేకరిస్తారు. వాటి ఆధారంగా డబ్బును కొల్లగొడతారు.

# మహిళల భద్రతే షీ టీమ్స్ లక్ష్యం

**ఉన్నత పాఠశాల విద్యార్థులకు అవగాహనా**

**జననినాదం,కెరమరి16:**మహిళ భద్రత, రక్షణ కోసమే షీ టీమ్స్ పని చేస్తున్నాయనిహా షీ టీమ్ ఎస్సై తిరుమల అన్నారు. సోమవారం మండలంలోని గోయా గాం ఉన్నత పాఠశాలలో బాల బాలికలకు భరోసా, షీ టీం ఆధ్వర్యంలో చట్టాలపై అవగాహన సదస్సు ఏర్పాటు చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా భరోసా టీం ఇంచార్జి ఎస్సై తిరుమల మాట్లాడుతూ....బాలబాలికలకు గుడ్ టచ్, బ్యాట్ టచ్ , ఫోక్సో చట్టం పై వివరించారు. పోక్సో చట్టం ప్రకారం అమలులో ఉన్న శిక్షల గురించి,బాల్య





వివాహ నిరోధక చట్టం పై అవగాహన కల్పించారు. అత్యాచార బాధితులు భరోసా సెంటర్ ను ఎలా ఆశ్రయించవచ్చు, వారికి భరోసా సెంటర్లో లభించే సదుపాయాలు వంటి విషయాల గూర్చి తెలిపారు. బాలబాలికలకు సెల్ఫ్ కాన్ఫిడెన్స్, ప్రస్తుత సమాజంలో ఉన్న పరిస్థితులను వివరించారు. సామజిక మధ్యమాలు,మొబైల్ ఫోన్స్ ద్వారా లాభాలు,నష్టాలు గురించి తెలియజేశారు. షీ టీం ఇంచార్జ్ సునీత మాట్లాడుతూ మహిళలపై హింస ,వేధింపుల, సైబర్ క్రైమ్ ల బారిన పడితే వెంటనేహా షీటీం ను సంప్రదించాలని సూచించారు. సామాజిక మాధ్యమాల అయినా ఫేస్బుక్, వాట్సప్, ఇన్స్టాగ్రామ్ వంటి వాటి పట్ల అప్రమత్తం గా ఉండాలన్నారు. వాటి వినియోగంలో చాలా జాగ్రత్తగా ఉండాలని ఫోటోలు, వీడియోలు పోస్ట్ చేసే సమయంలో వ్యక్తిగత భద్రతకు సంబంధించినహా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మహిళలకు రక్షణ కల్పించడం కోసమే షీ టీం , భరోసా సెంటర్లు పనిచేస్తున్నాయుని పేర్కొన్నారు. అత్యవసర సమయంలో డయల్ 100కు కాల్ చేయాలన్నారు. భరోసా నెంబర్ 8712670561, ఆసిఫాబాద్హా సబ్ డివిజన్ షీ టీం నెంబర్ 87126 70565, చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098లి సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది విజయలక్ష్మి, పాఠశాల ఉపాధ్యాయులు, బాలికలు పాల్గన్నారు.

## మంచు కుటుంబంపై మూడు ఎఫ్ఐఆర్ లు నమోదు

**రాచకొండ సీపీ సుధీర్ బాబు**

హైదరాబాద్ డిసెంబర్ 16: మంచు కుటుంబంపై మూడు ఎఫ్ఐఆర్ లు నమోదు చేసినట్లు రాచకొండ సీపీ సుధీర్ బాబు చెప్పారు. ఇటీవల మంచు మోహన్ బాబు, ఆయన చిన్న కొడుకు మంచు మనోజ్ ల మధ్య వివాదం నెలకొన్న సంగతి తెలిసిందే. వీరిద్దరూ ఒకరిపై ఒకరు తమ ప్రాణాలకు ప్రమాదం ఉందంటూ పోలీసులకు ఫిర్యాదు చేసుకున్నారు. దీంతో మంచు ఫ్యామిలీ రచ్చ తెలుగు రాష్ట్రాల్లో హాట్ టాపిక్ అయ్యింది. తాజాగా మంచు ఫ్యామిలీ వివాదంపై స్పందించిన రాచకొండ సీపీ.. మంచు కుటుంబంపై మూడు కేసులు నమోదయ్యాయని? వాటిపై దర్యాప్తు చేస్తున్నామని చెప్పారు. లీగల్గా ఏది చేయాలో అది చేస్తామన్నారు. మోహన్బాబుకు ఇప్పటికే నోటీసులు ఇచ్చామని.. అయితే, ఈ నెల 24 వరకు మోహన్బాబు టైం అడిగారని తెలిపారు. కోర్టు టైం ఇచ్చింది కాబట్టి అరెస్ట్ చేయలేదని రాచకొండ సీపీ సుధీర్ బాబు తెలిపారు.

## అంతరాష్ట్ర డ్రగ్స్ ముఠా గుట్టు రట్టు...
## భారీగా డ్రగ్స్ స్వాధీనం

హైదరాబాద్: డ్రగ్స్ను నియంత్రించేందుకు పోలీసులు, ప్రభుత్వం ఎన్నో ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ ఏదో రకంగా డ్రగ్స్ సరఫరా మాత్రం కొనసాగుతూనే ఉంది.. డ్రగ్స్ కేసులో పట్టుబడితే కఠిన చర్యలు తప్పవన్న పోలీసుల హెచ్చరికలను కూడా డ్రగ్ ఫెడ్లర్లు పట్టించుకోని పరిస్థితి. షరా మామూలే అన్న చందంగా డ్రగ్స్ సరఫరా చేసేందుకు ప్రయత్నిస్తూ ఉన్నారు. పోలీసులకు చిక్కడం.. ఆపై బయటకు వచ్చిన తర్వాత కొద్ది కాలం గ్యాప్ ఇచ్చి మళ్లీ డ్రగ్స్ సరఫరా చేయడం అనేది వారికి పరిపాటిగా మారింది. ఒకేసారి పెద్ద మొత్తంలో డబ్బు సంపాదించాలనే అత్యాశతో చాలామంది డ్రగ్స్ను సరఫరా చేస్తూ పోలీసులకు చిక్కుతున్నారు. చాలాసార్లు యువకులు, స్టూడెంట్స్ కూడా డ్రగ్స్ సరఫరా చేస్తూ పట్టుబడిన సందర్భాలు ఎన్నో. విలాసవంతమైన జీవితం గడపాలని, అతి తక్కువ కాలంలో ఎక్కువ డబ్బు సంపాదించాలనే అత్యాశతో యువత ఈ దారిని ఎంచుకున్నట్లు సమాచారం. వారిని అదుపులోకి తీసుకున్న పోలీసులు కౌన్సెలింగ్ ఇస్తున్నారు. అయితే తాజాగా ఎల్బీనగర్లో భారీగా డ్రగ్స్ పట్టుబడటం సంచలనంగా మారింది. కోటి 25 లక్షల విలువచేసే 53.5 కిలోల మాదకద్రవ్యాలను రాచకొండ పోలీసులు పట్టుకున్నారు. మధ్యప్రదేశ్ నుంచి హైదరాబాద్ మాదకద్రవ్యాల అక్రమ రవాణా చేస్తున్న అంతరాష్ట్ర రాకెట్ను మీర్పేట్ పోలీసులతో కలిసి ఎల్బీనగర్ జోన్ ఎస్వోటీ పోలీసులు ఛేదించారు. నిందితుల నుంచి కోటి 25 లక్షల విలువచేసే 53.5 కిలోల గసగసాల మాదక ద్రవ్యాలు స్వాధీనం చేసుకున్నారు

# జామ ఆకులతో టీ తయారు చేసి ఉదయాన్నే తాగితే..?



రోజూ ఉదయం నిద్ర లేవగానే చాలా మంది తమ రోజును టీ లేదా కాఫీతో ప్రారంభిస్తారు. ఉదయం టీ లేదా కాఫీ తాగనిదే కొందరికి తృప్తి అనిపించదు. అవి తాగాకే తమ పనులను మొదలు పెడతారు. అయితే ఇలా ఉదయం పరగడుపునే టీ లేదా కాఫీ తాగడం అంత శ్రేయస్కరం కాదని వైద్య నిపుణులు చెబుతున్నారు. టీ, కాఫీలకు బదులుగా హెర్బల్ టీలను తాగితే మంచిదని వారు సూచిస్తున్నారు. ఇక మనకు అందుబాటులో ఉండే అనేక రకాల హెర్బల్ టీలలో జామ ఆకుల టీ కూడా ఒకటి. చాలా మంది ఇళ్లలో జామ చెట్లు ఉంటాయి. వీటి నుంచి లేత ఆకులను కోసి వాటిని నీటిలో వేసి మరిగించి ఆ నీటిని వడకట్టి తాగవచ్చు. లేదా మార్కెట్‌లో జామ ఆకుల టీ పొడి ప్యాకెట్లు కూడా లభిస్తాయి. వాటితోనూ ఈ టీని తయారు చేసి తాగవచ్చు. ఈ టీని సేవించడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని వైద్య నిపుణులు చెబుతున్నారు.

**సీజనల్ వ్యాధులకు చెక్..:** జామ ఆకుల్లో యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయి. అందువల్ల ఈ ఆకులతో తయారు చేసే టీని సేవించడం వల్ల మన శరీరంలోని ఫ్రీ ర్యాడికల్స్ నశిస్తాయి. దీంతో కణాలు దెబ్బ తినకుండా ఉంటాయి. ఫలితంగా క్యాన్సర్, గుండె జబ్బులు రాకుండా అడ్డుకోవచ్చు. అలాగే జామ ఆకుల్లో విటమిన్ సి కూడా అధికంగానే ఉంటుంది. ఇది రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. దీంతో మనకు సీజనల్‌గా వచ్చే దగ్గు, జలుబు నుంచి ఉపశమనం పొందవచ్చు. చలికాలంలో జామ ఆకులతో టీ తయారు చేసి తాగడం వల్ల మనకు ఎంతగానో మేలు జరుగుతుంది. ఈ సీజన్‌లో వచ్చే దగ్గు, జలుబు నుంచి ఉపశమనం పొందడమే కాదు, జ్వరం కూడా త్వరగా తగ్గుతుంది.

**చర్మం కాంతి పెరుగుతుంది..:** జామ ఆకుల్లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలించి చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. దీంతో చర్మంలో కాంతి పెరుగుతుంది. చర్మంపై ఉండే ముడతలు, మచ్చలు, మొటిమలు తగ్గుతాయి. చర్మం ఎప్పటికీ యవ్వనంగా కనిపిస్తుంది. జామ ఆకులతో తయారు చేసే టీని సేవించడం వల్ల బ్లడ్ షుగర్ లెవల్స్ సైతం అదుపులోకి వస్తాయి. దీంతో డయాబెటిస్ నియంత్రణలో ఉంటుంది. డయాబెటిస్ ఉన్నవారికి జామ ఆకులు ఎంతో మేలు చేస్తాయి. దీని వల్ల షుగర్ కంట్రోల్ అవుతుంది.

**అధిక బరువు తగ్గుతారు..:** జామ ఆకులతో టీ తయారు చేసి ఉదయం తాగడం వల్ల రోజంతా శరీర మెటబాలిజం పెరుగుతుంది. దీంతో క్యాలరీలు వేగంగా ఖర్చువుతాయి. ఫలితంగా కొవ్వు కరుగుతుంది. అధిక బరువు తగ్గుతారు. బరువు తగ్గాలని చూస్తున్న వారికి జామ ఆకులు ఎంతగానో మేలు చేస్తాయి. జామ ఆకులతో టీ తయారు చేసి తాగడం వల్ల కడుపు ఉబ్బరం, అసిడిటీ, అజీర్ణం వంటి సమస్యల నుంచి బయట పడవచ్చు. జీర్ణ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. ఇలా జామ ఆకుల టీ మనకు ఎంతగానో ఉపయోగపడుతుంది. అయితే ఈ టీని రోజుకు ఒక కప్పు తాగినా చాలు ఎన్నో లాభాలను పొందవచ్చు.

# ఫార్మాసిటీలోనే ఫార్మా విలేజ్?

**లగచర్ల, జహీరాబాద్‌లో వ్యతిరేకతతో సర్కారు వెనక్కి**

**ముచ్చర్లలో అన్నీ సిద్ధంగా ఉండటంతో అక్కడే ఏర్పాటు**



హైదరాబాద్, : ఫార్మా విలేజ్‌ల ప్రతిపాదనపై రేవంత్‌రెడ్డి ప్రభుత్వం వెనక్కు తగ్గింది. ఫార్మా అనగానే ప్రజల నుంచి వ్యతిరేకత వ్యక్తమవుతుండటంతో పునరాలోచనలో పడింది. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం రంగారెడ్డి జిల్లా ముచ్చర్ల ప్రాంతంలో సిద్ధం చేసిన ఫార్మాసిటీలోనే జనరల్ ఇంజినీరింగ్ పార్క్‌ను ఏర్పాటు చేయాలని, అనంతరం అక్కడే ఫార్మా విలేజ్‌ను కూడా ఏర్పాటు చేయాలని నిర్ణయానికి వచ్చినట్టు పారిశ్రామిక వర్గాల్లో చర్చ జరుగుతున్నది. ఫార్మాసిటీకి బదులుగా రాష్ట్రం నలువైపులా 10 ఫార్మా విలేజ్‌లు ఏర్పాటు చేయాలని నిర్ణయించిన కాంగ్రెస్ సర్కారు.. తొలుత వికారాబాద్, జహీరాబాద్ ప్రాంతాల్లో వాటిని ఏర్పాటు చేసేందుకు నోటిఫికేషన్ జారీచేసిన విషయం విదితమే. కానీ, ఆ జిల్లాలోని లగచర్లలో ఫార్మా విలేజ్ భూసేకరణపై ప్రజల నుంచి తీవ్ర ప్రతిఘటన ఎదురవడంతో రావడంతో ప్రభుత్వం వెనక్కు తగ్గింది. అక్కడ ఫార్మా విలేజ్ స్థానంలో ఇండస్ట్రియల్ కారిడార్‌ను ఏర్పాటు చేస్తున్నట్టు ప్రకటించింది. జహీరాబాద్‌లో సైతం ఫార్మా విలేజ్ పట్ల ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతుండటంతో అక్కడ లగచర్ల రైతుల తిరు గుబాటు తరహా ఘటనలు తలెత్తకుండా చూ సేందుకు అధికారులు క్షేత్రస్థాయిలో రైతుల నుంచి అభిప్రాయాలు సేకరించారు. భూసేకరణ కోసం బలప్రయోగానికి దిగితే అక్కడ కూడా ప్రజలు తిరగబడే అవకాశం ఉన్నదని ప్రభుత్వానికి నివేదించినట్టు సమాచారం. దీంతో ప్రజావ్యతిరేకతను మరింత పెంచుకోవడం కంటే ఉన్న అవకాశాలను వినియోగించుకోవడమే ఉత్తమమని కాంగ్రెస్ ప్రభుత్వం ఒక నిర్ణయానికి వచ్చినట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది.

తొలుత కాలుష్యం లేని పరిశ్రమలకు అనుమతి: ఫార్మాసిటీ స్థానంలో జనరల్ ఇండస్ట్రియల్ పార్కును ఏర్పాటు చేసేందుకు టీజీఐఐసీ ఇప్పటికే లేఅవుట్‌ను కూడా సిద్ధం చేసింది. అక్కడ ముందుగా ఫార్మా పరిశ్రమలను కాకుండా సాధారణ పరిశ్రమలతోపాటు కాలుష్యానికి ఆస్కారంలేని ఔషధ కంపెనీలను అనుమతించాలని నిశ్చయించినట్టు తెలిసింది. ఔషధ పరిశ్రమలో ఫార్ములేషన్లు, బల్క్‌డ్రగ్స్ తయారీ విభాగాలు ఎంతో కీలకమైనవి. ఇవి కాలుష్యాన్ని సృష్టించేవి కావడంతో తొలుత రసాయనాల శుద్ధి ప్లాంట్లను ఏర్పాటు చేయాలని, ఆ తర్వాతే ఔషధ పరిశ్రమలకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వాలని రేవంత్‌రెడ్డి భావిస్తున్నట్టు సమాచారం. ఇలా చేస్తే రద్దయిన ఫార్మాసిటీ మళ్లీ మనుగడలోకి వచ్చే అవకాశం ఉంటుందని చెప్పవచ్చు.

# రేగు పండ్లను తింటే ఇన్ని లాభాలా.. ఎవరూ చెప్పనేలేదే..!



చలికాలం మొదలైందంటే చాలు మనకు రేగు పండ్లు ఎక్కువగా కనిపిస్తుంటాయి. రహదారుల పక్కన బండ్లపై రేగు పండ్లను ఎక్కువగా విక్రయిస్తుంటారు. వీటినే జుజుబి పండ్లని కూడా అంటారు. ఈ పండ్లు కాయలుగా ఉన్నప్పుడు వగరుగా ఉంటాయి. అదే పండితో మాత్రం తియ్యగా ఎంతో రుచిగా ఉంటాయి. ఈ చెట్లు 5 నుంచి 7 మీటర్ల ఎత్తు వరకు పెరుగుతాయి. ఆసియాలోని అనేక ప్రాంతాల్లో ఈ చెట్లు పెరుగుతాయి. వీటినే ఇండియన్ డేట్స్ అని కూడా పిలుస్తారు. ఈ పండ్లను ఈ సీజన్‌లో తినడం వల్ల అనేక లాభాలు కలుగుతాయి. రేగు పండ్లలో అనేక పోషకాలు ఉంటాయి. ఇవి మనల్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. కనుక సీజనల్‌గా లభించే రేగు పండ్లను తినడం వల్ల మనం అనేక లాభాలను పొందవచ్చు. అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. ఈ పండ్లను తింటే ఫైబర్ సమృద్ధిగా లభిస్తుంది. అలాగే ప్రోటీన్లు కూడా వీటిల్లో సమృద్ధిగానే ఉంటాయి. ఇవి బరువును తగ్గించడంలో సహాయం చేస్తాయి.

షుగర్ తగ్గుతుంది, నిద్ర పడుతుంది..: రేగు పండ్లను తినడం వల్ల క్యాలరీలు తక్కువగా లభిస్తాయి. పైగా వీటిల్లో ఉండే ఫైబర్ ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయకుండా చేస్తుంది. దీంతో అధిక బరువును తగ్గించుకోవడం తేలికవుతుంది. అలాగే షుగర్ ఉన్నవారు ఈ పండ్లను తింటే షుగర్ లెవల్స్‌ను తగ్గించుకోవచ్చు. డయాబెటిస్ ఉన్నవారికి రేగు పండ్లు ఎంతో మేలు చేస్తాయి. డయాబెటిస్‌ను నియంత్రించుకునేందుకు దోహదపడతాయి. రేగు పండ్లను తినడం వల్ల శరీరంలోని కొవ్వు కరిగిపోతుంది. పొట్ట దగ్గరి కొవ్వు తగ్గి ఆరోగ్యంగా ఉంటారు. ఈ పండ్లలో న్యూరో ప్రొటెక్టివ్ గుణాలు ఉంటాయి. అందువల్ల ఇవి నాడీ మండల వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతాయి. దీంతో ఆందోళన, కంగారు వంటి సమస్యలు తగ్గుతాయి. అలాగే మైండ్ రిలాక్స్ అవుతుంది. మానసిక ప్రశాంతత కలుగుతుంది. దీంతో నిద్రలేమి నుంచి బయట పడవచ్చు. రాత్రి పూట నిద్ర చక్కగా పడుతుంది.గుండె ఆరోగ్యానికి, ఇన్‌ఫెక్షన్లు తగ్గేందుకు..: రేగు పండ్లలో ఉండే యాంటీ డిప్రెసెంట్ గుణాలు ఒత్తిడి, ఆందోళన, డిప్రెషన్‌ను తగ్గిస్తాయి. దీంతో మానసిక ఆరోగ్యం మెరుగు పడుతుంది. అలాగే వీటిల్లో ఉండే ఫ్లేవనాయిడ్స్ మెదడు పనితీరును మెరుగు పరుస్తాయి. దీంతో మెదడు యాక్టివ్‌గా పనిచేస్తుంది. ఉత్తేజంగా ఉంటారు. ఈ పండ్లలో నైట్రిక్ ఆక్సైడ్ ఉంటుంది. అందువల్ల ఈ పండ్లను తింటే హైబీపీ తగ్గుతుంది. ఈ పండ్లలో ఉండే పొటాషియం రక్త నాళాలనువెడల్పుగా చేసి రక్త సరఫరాను మెరుగు పరుస్తుంది. దీంతో బీపీ నియంత్రణలో ఉంటుంది. రేగు పండ్లలో బీటులినిక్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది యాంటీ ఇన్‌ఫ్లామేటరీ గుణాలను కలిగి ఉంటుంది. దీంతోపాటు యాంటీ బ్యాక్టీరియల్ ఏజెంట్‌గా కూడా పనిచేస్తుంది. దీని వల్ల బ్యాక్టీరియా, వైరస్ ఇన్‌ఫెక్షన్లు తగ్గుతాయి. మలబద్దకం, అలర్జీలకు..: రేగు పండ్లలో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఇది బీటులినిక్ యాసిడ్‌కు సహాయం చేస్తుంది. దీంతో శరీరంలో గ్లూటాథియోన్ స్థాయిలు పెరుగుతాయి. ఫలితంగా ఆక్సీకరణ ఒత్తిడి తగ్గుతుంది. దీంతో క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా ఉంటాయి. రేగు పండ్లలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది తీవ్రమైన మలబద్దకాన్ని సైతం తగ్గిస్తుంది. దీంతో రోజూ సుఖ విరేచనం అవుతుంది. అలాగే రేగు పండ్లను మరీ అధికంగా తింటే మాత్రం వేడి చేస్తుంది. అలాగే విరేచనాలు అయ్యే అవకాశాలు కూడా ఉంటాయి. కనుక వీటిని రోజూ గుప్పెడు మోతాదులో తింటే మంచిది. ఇక ఈ పండ్లను తినడం వల్ల బ్రొమెలెయిన్ అనే ఎంజైమ్ లభిస్తుంది. ఇది దగ్గు, జలుబు నుంచి ఉపశమనాన్ని అందిస్తుంది. రేగు పండ్లలో యాంటీ అల్లెర్జిక్ గుణాలు ఉంటాయి. ఈ పండ్లను తింటే అలర్జీల నుంచి ఉపశమనం లభిస్తుంది. ఇది యాంటీ హిస్టామైన్ గా పనిచేస్తుంది. కనుక అన్ని రకాల అలర్జీలు తగ్గుతాయి. ఇలా రేగు పండ్లను తినడం వల్ల అనేక అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. కాబట్టి ఈ సీజన్‌లో వీటిని మిస్ చేసుకోకుండా తినండి.

# కండరాలు, ఎముకలు బలంగా ఉండాలంటే వీటిని తినాలి..!

మనం ఆరోగ్యంగా, దృఢంగా ఉండేందుకు గాను కండరాలు, ఎముకలు ముఖ్య పాత్ర పోషిస్తాయి. ఇవి దృఢంగా ఉంటే మనకు ఎలాంటి అనారోగ్య సమస్యలు రావు. అలాగే మనం రోజంతా చురుగ్గా పనిచేస్తాం. యాక్టివ్‌గా ఉంటాం. మన సామర్థ్యం కూడా ఎక్కువగా ఉంటుంది. కనుక కండరాలు, ఎముకలను దృఢంగా ఉంచుకోవడం తప్పనిసరి. అయితే ఇవి దృఢంగా ఉండేందుకు గాను కేవలం వ్యాయామం చేస్తే సరిపోదు. మన ఆహారంలో పలు ఫుడ్స్‌ను తీసుకోవాల్సి ఉంటుంది. వీటి వల్ల కండరాలు, ఎముకలు దృఢంగా, ఆరోగ్యంగా ఉంటాయి. ఇక ఆ ఫుడ్స్ ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం. మాంసాహారం తినడం వల్ల కండరాల్లో బలం పెరుగుతుంది. వీటితోపాటు ప్రతి రోజూ ఒక కోడిగుడ్డును తిన్నా కండరాలు నిర్మాణమవుతాయి. అలాగే పాల ఉత్పత్తులు ఏవి తీసుకున్నా కూడా కండరాల బలం పెరుగుతుంది.బీన్స్, పాలు, పెరుగు..: బీన్స్‌ను తినడం అలవాటు చేసుకుంటే కండరాలు, ఎముకలను ఆరోగ్యంగా, దృఢంగా ఉంచుకోవచ్చు. సాల్మన్ లాంటి చేపలను తింటే కండరాల పుష్టి పెరుగుతుంది. ఎముకలు గట్టి పడాలంటే క్యాల్షియంతోపాటు విటమిన్ డి ఉండే ఆహారాలను తీసుకోవాలి. ముఖ్యంఆ పాలను తప్పనిసరిగా తీసుకోవాలి. పాలలో క్యాల్షియం అధికంగా ఉంటుంది. అలాగే పెరుగులోనూ క్యాల్షియం ఎక్కువగానే ఉంటుంది. అందువల్ల రోజూ పాలు లేదా పెరుగును ఆహారంలో భాగం చేసుకుంటే ఎముకలు దృఢంగా, ఆరోగ్యంగా ఉంటాయి. ముఖ్యంగా ఎదిగే పిల్లలకు బలం కోసం ఈ రెండింటినీ రోజూ ఇవ్వాలి. కొత్తిమీర, నారింజ రసం..: కొత్తిమీర, నారింజ రసంలో కూడా క్యాల్షియం అధికంగానే ఉంటుంది. ముఖ్యంగా చేపలను తింటే క్యాల్షియంతోపాటు విటమిన్ డి కూడా పొందవచ్చు. దీని వల్ల ఎముకలు దృఢంగా తయారవుతాయి. బ్రొకలి, గింజలు, బాదంపప్పు, జీడిపప్పు, పిస్తాలను తీసుకున్నా క్యాల్షియం, విటమిన్ డి లభిస్తాయి. ఇవి ఎముకలకు ఎంతో బలాన్నిస్తాయి. విటమిన్ సి, ఫాస్ఫరస్ ఉండే అరటి పండ్లను తింటే తక్షణమే శక్తి లభిస్తుంది. ముఖ్యంగా అరటి పండ్లు ఎముకల గట్టితనానికి ఉపయోగపడతాయి. ఈ పండ్లలో ఉండే విటమిన్ బి6 ఎముకల దృఢత్వానికి ఉపయోగపడే పలు ఎంజైమ్‌లను ఉత్పత్తి చేస్తుంది. కనుక అరటి పండ్లను తరచూతింటున్నా కూడా దృఢంగా, ఆరోగ్యంగా ఉండవచ్చు.వ్యాయామం..: కండరాలు, ఎముకలు దృఢంగా ఉండాలంటే ఆహారం ఎంత ముఖ్యమో వ్యాయామం కూడా అంతే ముఖ్యం.




కండరాలు, ఎముకల దృఢత్వానికి ఆహారం తీసుకునే వారు కచ్చితంగా వ్యాయామం చేయాల్సి ఉంటుంది. లేదంటే బరువు పెరుగుతారు. కనుక వ్యాయామం తప్పనిసరి. అలాగే రోజుకు తగినన్ని గంటలపాటు నిద్రించాల్సి ఉంటుంది. నిద్ర తక్కువ అయినా కూడా బరువు పెరిగిపోతారు. కాబట్టి రోజుకు కనీసం 6 నుంచి 8 గంటల నిద్ర ఉండేలా ప్లాన్ చేసుకోవాలి.

చీజ్, నువ్వులు, అవిసెలు..: ఇక క్యాల్షియం అధికంగా ఉండే ఆహారాల్లో చీజ్ కూడా ఒకటి. అయితే దీన్ని తింటే కచ్చితంగా వ్యాయామం చేయాల్సి ఉంటుంది. లేదంటే బరువు పెరుగుతారు. అలాగే క్యాల్షియం కోసం నువ్వులు, అవిసె గింజలను కూడా ఆహారంలో భాగం చేసుకోవచ్చు. ఇవి శరీర నిర్మాణానికి, కండరాల పనితీరుకు ఎంతో దోహధపడతాయి.

వీటితోపాటు పుట్టగొడుగులను కూడా ఆహారంలో భాగం చేసుకుంటే క్యాల్షియం, ప్రోటీన్లు లభిస్తాయి. ఇవి కండరాలను నిర్మించడంతో పాటు ఎముకలను దృఢంగా,ఆరోగ్యంగా ఉంచుతాయి. ఇలా పలు రకాల ఆహారాలను తినడం వల్ల కండరాలను, ఎముకలను దృఢంగా, ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు. అలాగే పలు ఇతర ఆరోగ్య ప్రయోజనాలు కూడా కలుగుతాయి.

# ఈ ఎలుకలు డ్యామ్ కట్టేస్తాయి!





ఇదిగో ఇక్కడ కనిపిస్తుందే ఆ డ్యామ్ కట్టేసరికి తలప్రాణం తోకకి వచ్చిందనుకో%ా% అన్నది తోకను నిమురుకుంటూ ఓ పెద్ద ఎలుక. ముఖ్యంగా పిల్లర్ల కోసం ఆ పెద్ద దుంగలు నరికే సరికి.. సారీ కొరికే సరికి దుంప తెగిందనుకో అంది మరో మధ్య వయసు నారింజ పండ్ల ఎలుక. ఏదేమైనా అందరం కట్టగట్టుకొని ఆనకట్ట కట్టడం భలే ఆనందం అబ్బా.. ఇంక మన ఇండ్లకు ఏ కాలమైనా సమస్యే లేదు అంది ఓ చిట్టి ఎలుక.

ఇదేం కార్టూన్ సినిమా కథ కాదండీ. నిజంగానే ఈ ఎలుకలు సమష్టిగా పనిచేసి నదుల దగ్గర డ్యామ్‌లు కడతాయి. జీవావరణ ఇంజినీర్లుగా వీటికి పేరుంది. ఇంతకీ ఇవి ఎందుకిలా చేస్తాయి. ఇక్కడి చిత్రాల్లో కనిపిస్తున్న ఎలుకలను బీవర్‌లుగా పిలుస్తారు. అమెరికాతో పాటు, యురేషియా ప్రాంతంలో అంటే ఉత్తరార్ధగోళంలో ఎక్కువగా నివసించే వీటి నైపుణ్యాలు అచ్చెరువొందిస్తాయి. పారే నదులు, నదీ పాయలు, సెలయేళ్లలో ఇవి నివసిస్తాయి. డోమ్‌ల ఆకృతిలో ఉండే వీటి ఇండ్లను నిర్మించుకోవడం కోసం తామే ఆ ధారలో ఓ చోట మడుగులను ఏర్పాటు చేసుకొంటాయి. అందుకోసం నదీ ప్రవాహ వేగాన్ని తగ్గించేందుకు ముందుగా నీటి ప్రవాహం అంచున ఉన్న పెద్దచెట్లను తన బలమైన నారింజ రంగు పండ్లతో కొరికి నేల కూలుస్తాయి. ఇవి తమ పళ్లతో 148 అడుగుల ఎత్తు, 45 అంగుళాల చుట్టుకొలత కలిగిన పెద్ద చెట్లను సైతం పడేసినట్టు రికార్డులున్నాయి. వీటి పళ్లలో ఇనుము ఎక్కువగా ఉండటం వల్ల వీటికా రంగు వస్తుందట. ఆ తర్వాత అన్నీ కలిసి ఆ దుంగలను నీటి ప్రవాహం వైపు నెట్టుకొస్తాయి. దుంగలు నిలబడటానికి తమ రెండు చేతులతో గుండ్రాళ్లు, మట్టిని పోగుచేసి ఒక దగ్గరికి తెస్తాయి. అవన్నీ కుదురుకుని నీటి ప్రవాహం నెమ్మదించాక చెట్ల కొమ్మలు, గులక రాళ్లు, ఇసుక, పుల్లలు, గడ్డి ఇలా అన్నింటినీ వేస్తూ ఒక ఆనకట్టను నిర్మిస్తాయి. దీంతో ఆ భాగం ఇండ్లు కట్టుకోవడానికి అనుకూలంగా మారుతుంది. ఇందులో పుల్లలు, రాళ్లూ ఏరుకొచ్చి బోర్లించిన గూడులా తమ ఇండ్లను కట్టుకుంటాయి. తినడానికి, ఉండటానికి, చలికాలం ఆహారం నిల్వ చేసుకునేందుకు వీలుగా విడివిడి భాగాలుగా నిర్మించుకుంటాయి. వీటి ద్వారాలు మాత్రం నీటిలోపలి నుంచి వెళ్లగలిగేలా మాత్రమే ఉంటాయి. అంటే నేల మీది వీటి శత్రువుల నుంచి తప్పించుకోవడానికన్నమాట. ఇక, ఇలా ఆనకట్ట కట్టి నీటి కొలను ఏర్పరచుకోవడం వల్ల నీటి మట్టం నియంత్రణలో ఉంటుంది. దాంతో గడ్డకట్టే చలిలోనూ అడుగున నీరు ఉండి వీటి రాకపోకలకు ఇబ్బంది ఉండదు. ఇవి ఇలా ఆనకట్ట కట్టడం వల్ల ఆ ప్రాంతంలో చేపలు, కప్పలు, పురుగులతో చక్కటి జీవావరణ వ్యవస్థ కూడా ఏర్పడుతుందట. చలికాలం ముందు డ్యామ్ మెయింటెనెన్స్ పనులను చేసుకుంటాయట బీవర్లు. ప్రకృతిలో ఎన్ని వింతలో కదూ!



మంగళ వారం
17-12- 2024

# జననినాదం

### టియుడబ్ల్యూజే నూతన కమిటీకి

## పొన్నం అభినందనలు

-జర్నలిస్టులకు అండగా నిలవాలని సూచన
-జర్నలిస్టుల సమస్యలను పరిష్కరిస్తామంటూ హామీ
-బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



**కరీంనగర్ :** అంతర్గత ఎన్నికల్లో ఐజేయు అనుబంధ టీయూడబ్ల్యూజే లో నూతనంగా ఎన్నికైన కరీంనగర్ జిల్లా కార్యవర్గానికి రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అభినందనలు తెలియజేశారు. ఈ మేరకు ఆదివారం ఆయన ఒక ప్రకటనను విడుదల చేశారు. జిల్లా అధ్యక్షునిగా ఎన్నికైన గాండ్ల శ్రీనివాస్, కార్యదర్శిగా ఎన్నికైన కొయ్యడ చంద్రశేఖర్, కోశాధికారిగా ఎన్నికైన గాజుల వెంకటేష్, ఉపాధ్యక్షులుగా ఎన్నికైన గాండ్ల సంపత్, శైలేందర్, ఎండి సుకూర్, సంయుక్త కార్యదర్శు లుగా ఎన్నికైన డి సంపత్,పోలు సంపత్, చిర్ర తిరుపతి ల పేర్లను ప్రస్తావిస్తూ అభినందనలు తెలియజేశారు. నూతనంగా ఎన్నికైన కొత్త కార్యవర్గం జర్నలిస్టుల పక్షాన వారికి అండగా నిలబడాలని ఆయన ఆకాంక్షించారు. ప్రజా పాలన ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యలను పరిష్కరిస్తుందని ఆయన స్పష్టం చేశారు.

### బాల సదనాన్ని ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలి

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
**బాల సదనాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**



ఖమ్మం,జననినాదం16: బాల సదనాన్ని ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలని, దీనికి సంబంధించిన పనులను పకడ్బందీగా అధికారులు పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. సోమవారం నగరంలోని బాల సదనం భవనాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.బాల సదనంలో చేపట్టాల్సిన మరమ్మత్తు పనులు, పిల్లలకు ఆహ్లాదం కోసం కల్పించాల్సిన ఆట పరికరాల పనులకు సంబంధించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఖాళీ స్థలంలో ఉన్న బండలను తొలగించి భూమి చదును చేయాలని అధికారులకు తెలిపారు. అక్కడ పిల్లలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించే దిశగా ఉయ్యాల, జారుడు బండ, షటిల్ కోర్ట్ వంటి వివిధ ఆటలకు ఏర్పాటు చేస్తూ మంచి ప్లే ఏరియా సిద్ధం చేయాలని కలెక్టర్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. బాల సదనం భవనంలో అవసరమైన మరమత్తు పనులు చేపట్టాలని, భవనం గోడలపై ఆకర్షణీయమైన పెయింటింగ్స్ ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ తనిఖీల్లో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా సంక్షేమ అధికారి కె. రాంగోపాల్ రెడ్డి, బాల సదనం సూపరింటెండెంట్ వరలక్ష్మి, సంబంధిత అధికారులు, తదితరులు ఉన్నారు.

## రెండు వర్గాల మధ్య ఘర్షణ..ముగ్గురు మృతి

సామర్లకోట: కాకినాడ జిల్లా వేట్లపాలెం గ్రామం మంగాయమ్మ కాలనీలో ఇంటి నిర్మాణ విషయంలో రెండు కుటుం బాల మధ్య జరిగిన ఘర్షణలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు మృతిచెందారు. ఘటన స్థలాన్ని జిల్లా ఎస్పీ విక్రాంనీత్ పాటిల్ పెద్దా పురం డిఎస్పి శ్రీహరి రాజు సామ ర్లకోట సిఐ కృష్ణ భగవాన్ పరిశీ లించారు.డిఎస్పీ మాట్లాడు తూ..ఒక కుటుంబానికి చెందిన వ్యక్తులు మంగయమ్మ కాలనీలో మాలచెరువు సమీపంలో ఇంటి నిర్మాణం చేపట్టారు.ఈపనులను మరో కుటుంబానికి చెందిన వారు వ్యతిరేకిస్తున్నారు. ఇంటికి శ్లాబ్ వేసే సమయంలో రెండుకుటుం బాల మధ్య మళ్లీ ఘర్షణ జరిగింది. అక్కడ పనులు చేసుకుంటున్న వారిపై బత్సల కుటుంబానికి చెం దిన కొందరు ఒక్కసారిగా కత్తులతో దాడిచేశారు.ఈ ఘటనలో కార్దారి చంద్రరావు అక్కడికక్కడే మృతి చెందగా, కార్టారి ప్రకాశ రావుసా మర్లకోట ప్రభుత్వాస్పత్రికి తరలి స్తుండగా మృతిచెందాడు. తీవ్రంగా గాయపడిన కర్దారి ఏసును కాకి నాడ ప్రభుత్వాస్పతికి తర లిస్తుం డగా మార్గంమధ్యలో చనిపోయి న్నట్లు పోలీసులు తెలిపారు. గాయపడిన వారిని చికిత్స నిమిత్తం కాకినాడ ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

## ప్రజా వినతులను సత్వరమే పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**





ఖమ్మం : డిసెంబర్ 16: ప్రజావాణిలో వచ్చిన వినతులను సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఖమ్మం మదీన మసీదు అధ్యక్షుడు ఎం.డి. హకీం ముస్తఫా నగర్ ఏరియాలోని మైనారిటీలకు ఖబరస్తాన్ ఏర్పాటుకు భూమి కేటాయించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఖమ్మం అర్బన్ తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. కల్లూరు మండలం చెన్నూరు గ్రామానికి చెందిన చింతలపాటి చెన్నారావ్ మన ఊరు మన బడి పథకం క్రింద తల్లాడ మండలం కుర్నవల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు 45 లక్షల విలువ గల పనులు చేశానని, అందులో 10 లక్షల వరకు బిల్లులు పెండింగ్ లో ఉన్నాయని, త్వరగా ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా విద్యా శాఖ అధికారికు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ముదిగొండ మండలం వల్లభి గ్రామానికి చెందిన కృష్ణవేణి వల్లభి గ్రామం నందు అంగన్వాడీ కేంద్రంలో అంగన్వాడీ టీచర్ పోస్ట్ ఖాళీ అయినందున ఎస్టి కులస్తురాలైన తనకు అవకాశం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా సంక్షేమ అధికారికి రాస్తూ నిబంధనల ప్రకారం పరిశీలించి చర్యలు తీసుకోవాలని తెలిపారు.తల్లాడ గ్రామానికి చెందిన ఈలప్రోలు అంజలి ఇందిరమ్మ ఇంటి కోసం దరఖాస్తు చేసుకోగా, ఈఈ హౌసింగ్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ఈ ప్రజావాణిలో డిఆర్డీవో సన్యాసయ్య, డిఆర్వో ఎం. రాజేశ్వరి, కలెక్టరేట్ ఏ.ఓ. అరుణ, జిల్లా అధికారులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

### ట్రైన్ లో నుంచి మీ వస్తువు పడిపోయిందా?

## వెంటనే ఇలా పొందవచ్చు



ఎవరైనా దూర ప్రయాణాలు చేయాలి అంటే ఎక్కువగా ట్రైన్ ను ఎంచుకుంటారు. ఈ ట్రైన్ ద్వారా రవాణా సులభం అవుతుంది. బస్, కారు వంటివి కొన్ని సార్లు ఇబ్బంది పెడతాయి. ముందుగా బుక్ చేసుకొని ట్రైన్ జర్నీ చేస్తే మీ జర్నీ సులభం అవుతుంది. అయితే ఈ జర్నీలో కొన్ని సార్లు లగేజ్ ను మర్చిపోతారు. విలువైన సామాన్లు మర్చిపోతారు. మరికొన్ని సార్లు రీల్స్ చేస్తూ, ఫోటోలు దిగుతూ లేదా ఛార్జింగ్ పెడుతూ ఫోన్ ను బయట పడేసుకుంటారు. అది రైల్వే ట్రాక్ పైన పడిపోతుంది. అలాంటప్పుడు మీ ఫోన్ ను ఎలా తీసుకోవాలి. మధ్యలో తీసుకుందాం అంటే అది బస్ కాదు కద ఆగడానికి. మరి ఎలా అనుకుంటున్నారా? అయితే ఈ ఆర్టికల్ చదివేసేయండి. మన భారతీయ రైల్వే ప్రపంచంలో అతి పెద్ద నాల్గవ రైల్వే వ్యవస్థ. బస్సులు, కార్లు, విమానాలతో పోలిస్తే ట్రైన్ టికెట్ చాలా తక్కువ. అందుకే ఈ రవాణాను ఎంచుకుంటారు చాలా మంది. ధర తక్కువ, సేఫ్ ఎక్కువ. సో ట్రైన్ ఎంచుకోవడంలో ఎలాంటి తప్పు లేదు కదా. ఇక రైల్లో ప్రయాణిస్తుంటే కొందరు డోర్ దగ్గర నిల్చొని మరీ జర్నీ చేస్తుంటారు. అదొక థ్రిల్ ను ఇస్తుంది కూడా. మరికొందరు విండోకి దగ్గర కూర్చొంటారు. బయట పరిసరాలు చూస్తూ ఎంజాయ్ చేస్తారు. అదే సమయంలో సెల్ ఫోన్లో ఫోటోలు, వీడియోలు తీసుకోవడం కూడా కామన్. మరికొందరు ఈ రైలు ఎక్కే హడావుడిలో హ్యాండ్ బ్యాగ్ లు, పర్సులు కూడా పడేసుకుంటారు. మీకు కూడా ఇలాంటి సమస్య ఎదురు అయిందా? ఇలా జరిగినప్పుడు ఆ వస్తువు దొరకదు అని నిరాశ పడుతారు. కానీ ఇప్పటి నుంచి ఆ చింత అవసరం లేదు. ఇలాంటి సంఘటనలు జరిగితే జస్ట్ రైల్వే శాఖను సంప్రదించాలి. దీని ద్వారా వెంటనే పడిపోయిన మీ వస్తువు మీకు దొరికే ఛాన్స్ ఉంటుంది. రైలులో ప్రయాణించేటప్పుడు ట్రాక్ పై సెల్ ఫోన్ పడేసుకున్నారా? డోర్ దగ్గర నిల్చొని పడేసుకుంటారు. ఈ విధంగా మీ వస్తువులు పడిపోతే వాటిని తిరిగి పొందే అవకాశం ఉంది. మరి దీనికి మీరు ఏం చేయాలి అనుకుంటున్నారా? మీ ఫోన్ లేదా వస్తువు పడిపోతే అక్కడ ఉన్న రైల్వే పోల్స్ పై ఉండే పసుపు, ఆకుపచ్చ రంగుల్లో ఉన్న నెంబర్లను చూసి గుర్తు పెట్టుకోవాలి. వెంటనే ట్రైన్ లో ఉన్న టికెట్ కలెక్టర్ లేదా రైల్వే పోలీసులకు చెప్పాలి. ఇలా చెప్పిన వెంటనే వారు తమ సిబ్బందికి సమాచారం ఇస్తారు. దీని ద్వారా మీ వస్తువు రికవరీ చేయిస్తారు. మీకు టీసీ అందుబాటులో లేకున్నా సరే 182 లేదా 139 నంబరుకి కాల్ చేయండి. మీ ఫోన్ పడిపోయిన చోటు, రైల్వే పోల్స్ నంబర్లు, దగ్గర్లో ఉన్న స్టేషన్, టైమ్ వంటి వివరాలు చెప్పడం వల్ల కూడా సమస్య సాల్వ్ అవుతుంది. వెంటనే వారు రైల్వే ప్రొటెక్షన్ ఫోర్సు ను పంపిస్తారు. మీ సెల్ ఫోన్ లేదా వస్తువును రికవరీ చేసి మీకు అప్పగిస్తారు. ఆలస్యం చేయవద్దు.
లేదంటే ఆ వస్తువు ఇతరులకు లభించే అవకాశం ఉంది. లేదంటే మీరు తర్వాత స్టేషన్ లో దిగి స్టేషన్ మాస్టర్ ను కలిసి వివరాలు చెప్పడం వల్ల కూడా రికవరీ జోన్ ఆఫీసర్ ద్వారా వాళ్లు అవసరమైన చర్యలు తీసుకునే అవకాశం ఉ ంటుంది.

## ఆ ఇద్దరికి నో ఎంట్రీ బోర్డు

మహబూబ్ నగర్, : పదేళ్లపాటు ఏకచత్రాధిపత్యంగా పాలించిన బీఆర్ఎస్కి ఉమ్మడి పాలమూరు జిల్లాలో ఓటర్లు కోలుకోలేని షాక్ ఇచ్చారు. ఉమ్మడి జిల్లాలోని 14 నియోజకవర్గాల్లో ఆ పార్టీ కేవలం రెండు సీట్లకే పరిమితం అయ్యింది. కేవలం గద్వాల, ఆలంపూర్ అసెంబ్లీ సెగ్మెంట్లలో మాత్రమే గులాబీ జెండా ఎగిరి జిల్లాలో పరువు దక్కించుకుంది. గద్వాల నుండి బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, అలంపూర్ నుంచి అనూహ్యంగా బరిలో నిలిచిన విజయుడు విజయం సాధించారు.అయితే గెలిచిన తర్వాత గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. దీంతో జిల్లా బీఆర్ఎస్లో ఒకే ఒక్కడుగా విజయుడు మిగిలిపోయారు. ఇక ఎమ్మెల్సీ అభ్యర్థిగా గెలిచిన చల్ల వెంకట్రామిరెడ్డి సైతం బీఆర్ఎస్లోనే ఉండిపోయాడు. మిగిలిపోయిన ఈ ఇద్దరు కూడా ముహూర్తంచూసుకుని కాంగ్రెస్లోకి మారుతారన్న ప్రచారం జరిగింది. ముహూర్తం కుదరలేదో? మరే ఇతర కారణాలో తెలియదు కానీ వారి పార్టీ మార్పు వ్యవహారం అక్కడితో ఆగిపోయిందిగడచిన అసెంబ్లీ ఎన్నికల్లో అలంపూర్ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో నిలిచిన సంపత్ కుమార్కు ఓటమి తప్పలేదు. తన అనుచరుడైన విజయుడుని అనూహ్యంగా బరిలో ఉంచి సంపత్ కుమార్ ఓటమికి కారణమయ్యారు చల్ల వెంకట్రామిరెడ్డి. కానీ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో ఆయన గెలిపించుకున్న అభ్యర్థి డమ్మీగా ఉండిపోవాల్సి వస్తుందంట. తాను ఎమ్మెల్సీగా ఉండి తన అనుచరుడు ఎమ్మెల్యేగా ఉన్నప్పటికీ నియోజకవర్గంలో తమకు సరైన గుర్తింపు లేదని వెంకటరామిరెడ్డి మధనపడుతు న్నారంటఆలంపూర్ ఎన్నికలలో పోటీ చేసి ఓటమిపాలైన ఏఐసీసీ కార్యదర్శి సంపత్కుమార్ తన ఓటమికి ప్రధాన బాధ్యుడు ఎమ్మెల్సీ చల్లా వెంకట్రా మిరెడ్డి అని ఆగ్రహంతో ఉన్నారంట.. అందుకే వారిద్దరినీ కాంగ్రెస్లో చేర్చుకోకుండా అడ్డం పడుతున్నారంట. ఈ క్రమంలో నియోజకవర్గంలో జరుగుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలు, ఇతరాత్ర వ్యవహారాలకు సంబంధించి సంపత్కుమార్ పెత్తనమే నడుస్తుంది. నియోజకవర్గం యంత్రాంగం మొత్తం సంపత్కుమారే ఎమ్మెల్యే అన్నట్లు వ్యవహరిస్తుంది.అయినప్పటికీ ఏదో రకంగా కాంగ్రెస్లో చేరడానికి బీఆర్ఎస్ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు ప్రయత్నాలు చేసి విఫలం అయ్యారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ శ్రేణులు తమ పార్టీకి ఎమ్మెల్యే లేదు అన్న లోటు తెలియకుండా అధకారిక కార్యక్రమాలలో పాల్గొంటుండగా.. బీఆర్ఎస్ శ్రేణులు తమ పార్టీ ఎమ్మెల్యే ఉ న్నప్పటికీ.. ఏమి చేయలేని నిస్సహాయ స్థితిలో ఉన్నారు. ఆ క్రమంలో కొంతకాలంగా ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ మౌనంగా ఉండి పోవడంతో నియోజకవర్గ ప్రజలు వారి తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.అదలా ఉంటే ఇద్దరిలో గద్వాల ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి కాంగ్రెస్లో చేరిపోగా మిగిలిన ఎమ్మెల్యే విజయుడికి అవకాశం లేకుండా పోవడం చర్చనీయాంశంగా మారింది. కాంగ్రెస్ డోర్లు తెరుచుకోకపోవడంతో ఎమ్మెల్యే విజయుడు తప్పని పరిస్థితులలో బీఆర్ఎస్లో చురుగ్గా వ్యవహరించాలని చూస్తున్న కేడర్ సహకరించడం లేదంట.. ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి మాత్రం ఇప్పటికీ నియోజకవర్గం వైపు తొంగి చూడడం లేదు. ఎన్నికలలో ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే ఇచ్చిన హామీలు ఒక్కటి కూడా అమలయ్యే పరిస్థితి లేకపోవడంతో.. స్థానిక సంస్థల ఎన్నికలలో అలంపూర్ నియోజకవర్గంలో గులాబీ పార్టీకి ప్రతికూల ఫలితాలు తప్పవన్న ప్రచారం సాగుతోంది

### బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు అసెంబ్లీ నుంచి వాకౌట్

**హైదరాబాద్,:** బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు అసెంబ్లీ నుంచి వాకౌట్ చేశారు. సోమవారం ఉదయం మళ్లీ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా బిఆర్ఎస్ ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు మాట్లాడుతూ.. సర్పంచుల పెండింగ్ బిల్లులపై ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రూ. 691 కోట్ల బిల్లులు పెండింగ్లో ఉన్నాయని.. రాష్ట్రంలో బడా కాంట్రాక్టర్లకు మాత్రం బిల్లులు వస్తున్నాయి విమర్శించారు.ఏడాదిగా బిల్లులు చెల్లించకుండా సర్పంచులను గోస పెడుతున్నారని నిలదీశారు. గవర్నర్, మంత్రులను కలిసి సర్పంచులు మొరపెట్టుకున్నారని.. చలో అసెంబ్లీ చేపడితే నిరసనకారులను అరెస్టు చేశారని చెప్పారు. అయితే, సర్పంచుల పెండింగ్ బిల్లులపై ప్రభుత్వం సరైన సమాధానం ఇవ్వట్లేదని బిఆర్ఎస్ మెంబర్స్ నిరసన తెలుపుతూ..శాసనసభ నుంచి వాకౌట్ చేశారు.

### మేయర్ కు వినతి పత్రం అందించిన 40వ డివిజన్ ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు



ఖమ్మం: 40వ డివిజన్ లో ఇందిరమ్మ ఇండ్లు సర్వే సరిగా జరగటం లేదని ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులకు ఎటువంటి సమాచారం ఇవ్వకుండా స్థానిక కార్పొరేటర్ భర్త దాదే సతీష్ వచ్చిన సర్వే సిబ్బందితో కుమ్మక్కయి ప్రభుత్వాని తప్పుడు దోవ పట్టిస్తున్నారని 40వ డివిజన్ ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు వాపోయారు . దాదే సతీష్ తనకు అనుకూలంగా ఉన్న వ్యక్తులకు సర్వే చేపిస్తున్నాడని మున్సిపాలిటీ కార్యాలయంలో నగర పాలక సంస్థ మేయర్ పూను కొల్లు నీరజ కు వినతి పత్రాన్ని అందించారు . అతను బిఆర్ఎస్ పార్టీ నాయకుడని , మున్సిపాలిటీ కార్యాలయంలో కాంట్రాక్టర్ వర్కింగ్ ఇన్స్టెక్టర్ గా పని చేస్తున్నాడని పేర్కొన్నారు . డివిజన్ ప్రజల వద్ద నుండి డబ్బులు తీసుకుంటూ అక్రమ మార్గంలో సర్వే చేపిస్తున్నారని ఆరోపించారు . అతను పై విచారణ చేపట్టి తగు చర్యలు తీసుకోవాలని అలాగే సర్వే చేసే సిబ్బందిని మార్చాలని కోరారు . ఈ కార్యక్రమంలో 40వ డివిజన్ కాంటెస్ట్ కార్పొరేటర్ డివిజన్ ఇంచార్జి గడ్డికొప్పుల ఆనందరావు, డివిజన్ అధ్యక్షులు అబ్దుల్ ఆహాద్, నాయకులు అబ్దుల్ ఆహాద్, అజీమ్, జావిద్,గోపి, సమీర్, సన్నీ, మధు, యాసిన్, సంపత్ , జిలాని, రామకృష్ణ, రెహమాన్ , అబ్బాస్ తదితరులు పాల్గొన్నారు

### పోర్టులోని చెక్ పోస్టును పరిశీలించిన జాయింట్ కలెక్టర్

కాకినాడ: కాకినాడ పోర్టు నుంచి పిడిఎస్ బియ్యం అక్రమ ఎగుమతులను నిరోధించే చర్యల్లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు కాకినాడ సీ పోర్టు లిమిటెడ్ 2వ గేట్ వద్ద ఇటీవల నూతనంగా ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ ను జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా.. పౌరసరఫరాలు, రెవెన్యూ, పోలీస్, పోర్ట్ అధికారు లతో కలిసి పరిశీలించారు.ఇందులో భాగంగా ఆయన కేఎస్పీఎల్ పోర్టు లో ఉన్న ఉ షశ్రీ ట్రేడర్స్ కు చెందిన స్టఫ్డ్ రైస్ కంటైనర్ల నుండి చెక్ పోస్ట్ టీమ్ తో నమూనాలు సేకరించి పరీక్షలు చేయించారు.ఈ నమూ నాల పరీక్ష లలో ఫోర్టిఫైడ్ రైస్ కెర్నల్స్ లేనందున కంటైనర్లు లోని బియ్యం పీడీఎస్ ల బియ్యం కావని నిర్ధారించారు.ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల భద్రత నిమిత్తం ప్రతినెలా పంపిణీ చేస్తున్న బియ్యాన్ని రీసైక్లిం గ్ చేసి అక్రమ ఎగమతులు చేసే వారిపైకఠినచర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. తనిఖీలు పటిష్టంగా నిర్వహించేందుకు ఇటీవల నూతనంగా మరోక చెక్ పోస్టను కేఎఫ్సీఎల్ వద్ద ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ చెక్ పోస్ట్ ల వద్ద సుశిక్షుతులైన సిబ్బంది తనిఖీలు నిర్వహించిన అనంతరం వాహనాలకు గేట్ పాస్ ద్వారా అనుమతి ఇవ్వడం జరుగుతుందన్నారు. చెక్ పోస్ట్ వద్ద 24 గంటలు మూడు షిఫ్ట్ లలో రెవెన్యూ, పౌరసరఫరాల శాఖలకు చెందిన అధికారులతో కూడిన బృందం తనిఖీలు నిర్వహించి నమూనాలుసహకరించడం జరుగుతుందన్నారు. అనుమాత నమూనాలను విశ్లేషణ నిమిత్తం పౌరసరఫరాల శాఖ జిల్లా ల్యాబ్ కు పంపించడం జరుగుతుందని జేసీ రాహుల్ మీనా తెలిపారు.ఈ పరిశీలనలో జేసీ వెంట కాకినాడ డీఎస్పీ రఘువీర్ విష్ణు,ఇన్చార్జ్ పౌరసరఫరాల అధికారి అధికారిణి ప్రసన్న లక్ష్మీదేవి, పోర్టుఅధికారులు,పౌర సరఫరాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

Printed,PublishedandOwnedbyJADAVROHIDAS, PrintedatJADAVROHIDAS ,Associate printers,Padmanagar,Asifabad,Dist,Telangana-500001Publishedat,JANANINADAM,H..NO.12-27,Village;Fatkal , Mangi,Mandal;Lingapur,Dist:komaramBheem
(Asifabad),State Telangana-505001,Editor:JADAV ROHIDAS RNI No.TELTEL/2023/12314,Cell:9550100197,9490111460.